కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 16, నవంబర్ 2026 16 పేజీలు

రాష్ట్ర రహదారి అస్తవ్యస్తం....



16లో



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

2లో

ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల జిల్లాలో 13,913 మందికి నూతన చేయూత.. సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు

మిగిలిన అర్హుల దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో వివిధ కేటగిరీలకు చెందిన 13,913 మంది లబ్ధిదారులకు నూతన చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కొత్త పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.



వేడెక్కుతున్న రాజకీయం

నగరంలో అసలేం జరుగుతోంది....

2లో

- నాయకుల మధ్య రాజకీయ ఆదిపత్య పోరు ...
- బీజేపీ కార్పొరేటర్‌నే లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు
- త్రిముఖ రాజకీయ పోరులో కరీంనగర్ మేయర్ పీఠం
- రాజకీయ కక్షలతో కరీంనగర్ అభివృద్ధిలో వెనుకంజ
- పలు ఘటనతో వేడెక్కుతున్న నగర రాజకీయం

కరీంనగర్, బ్యూరో చీఫ్ ప్రభాతవార్త:

ప్రధాన రాజకీయ పార్టీల, నాయకుల మధ్య ఆదిపత్య పోరుతో కరీంనగర్ అభివృద్ధి లో వెనుకంజ పడడంతో పాటు కొద్ది గొప్పో చేసిన అభివృద్ధి ఎవరి ఖాతాలో పడుతుందోనని ఎవరి రాజకీయాలు వారు చేయడంతో అసలు నగరంలో ఏం జరుగు తుందో తెలియని పరిస్థితి నెలకొంది. కరీంనగర్ నగరంలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతూ ఉండడంతో నగర ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయ కులు ఒకరిపై మరొకరు కక్ష సాధింపు చర్యలతో ఘర్షణ లకు దిగడంతో పాటు కేసులు అయిన విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ మాత్రం రాష్ట్రంలో అధికారంలో మేమే ఉన్నామని ఎ అభివృద్ధి జరిగినా మా ఖాతాలోకి వెళుతుందని వేచి చూస్తున్నారు, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నిక లతో మొదలైన ఆధిపత్య పోరు ఇప్పుడు వ్యక్తిగత విమర్శలు, నిరసనలు,ఆరోపణలు, ప్రత్యారోపణల వరకు చేరింది. మేయర్ పీఠాన్ని దక్కించుకున్న బీజేపీ నగరంపై పట్టు సాధించగా మరింత బలపడేందుకు ప్రయత్నిస్తుంది. మరోవైపు ఎమ్మెల్యే స్థానాన్ని నిలబెట్టుకున్న బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకు నేందుకు కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సైతం నగరంలో పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోంది.



16లో

స్మార్ట్ యుగంలోనూ మూఢనమ్మకాల మత్తు...

2లో

- జమ్మికుంటలో జోరుగా తాయత్తుల దందా...!
- అమాయకత్వమే పెట్టుబడిగా అక్రమ వ్యాపారం
- టెక్నాలజీ పెరిగినా మారని ప్రజల ఆలోచనా తీరుపై మేధావుల ఆందోళన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: మనిషి అంతరిక్షంలోకి దూసుకు పోతున్నాడు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రపంచమే అరచేతిలోకి వచ్చే సింది. వైద్య, సాంకేతిక రంగాల్లో ఊహించని విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇంతటి ఆధునిక జనరేషన్‌లోనూ కొందరు ప్రజలు ఇంకా మూఢనమ్మకాల ఊబిలోనే కూరుకుపోతుండటం విస్మయానికి గురిచేస్తోంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఓ మసీదు సమీపంలో సాగుతున్న తాయత్తుల దందా ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల జిల్లాలో 13,913 మందికి నూతన చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు

మిగిలిన అర్హుల దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో వివిధ కేటగిరీలకు చెందిన 13,913 మంది లబ్ధిదారులకు నూతన చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కొత్త పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. అదనంగా అర్హులైన వారికి మరో 2,000 ఇళ్లు మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లాలో నూతన పింఛన్ల కోసం సుమారు 18,955 దరఖాస్తులు అందగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి 13,913 మందిని అర్హులుగా గుర్తించి పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించి అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనూ అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఒంటరి



మహిళలు, భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు ఈ పింఛన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా పింఛన్లు పొందుతున్న 13,913 మంది లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అందించే వాటా పరిమితంగా ఉండగా, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తదితర వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వమే పింఛన్ మొత్తాన్ని భరిస్తోందని వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఇంకా పింఛన్లు పొందని అర్హులైన వారికి కూడా రాబోయే రోజుల్లో పింఛన్లు అందుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం వివిధ కేటగిరీలకు చెందిన సుమారు 2.13 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెలా సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించిందని, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించినట్లు వివరించారు. ఒంటరి మహిళలు - 1,714 మంది (నెలకు రూ.2,016), వితంతువులు - 6,434 మంది (నెలకు రూ.2,016), దివ్యాంగులు - 2,710 మంది (నెలకు రూ.4,016), కల్లుగీత కార్మికులు - 1,873 మంది (నెలకు రూ.2,016), చేనేత కార్మికులు - 100 మంది (నెలకు రూ.2,016), ఫైలేరియా బాధితులు - 1,082 మంది (నెలకు రూ.2,016) మొత్తం 13,913 మంది లబ్ధిదారులు ఉండగా జిల్లాలోని 20 మండలాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ కొత్త పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంకా అర్హత ఉండి దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు, దరఖాస్తులు సమర్పించినప్పటికీ పరిశీలనలో మిగిలిపోయిన వారు ప్రత్యేక కౌంటర్లలో తమ వివరాలు సమర్పించాలని సూచించారు. అందిన దరఖాస్తులను మరోసారి పరిశీలించి, వారం నుంచి రెండు వారాల్లోగా అర్హతలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, డీఆర్‌డీఏ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, నూతన పింఛన్ల లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వేడెక్కుతున్న రాజకీయం

కరీంనగర్, బ్యూరో చీఫ్ ప్రభాతవార్త

దీంతో కరీంనగర్‌లో కమలం, కారు, హస్తం మధ్య త్రిముఖ రాజకీయ పోరు ఆసక్తికరంగా మారింది.అయితే ప్రస్తుతం నగర రాజకీయాల్లో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న అంశం బీజేపీ కార్పొరేటర్లపై సాగుతున్న రాజకీయ దాడుల ఆరోపణలు. ముఖ్యంగా కిసాన్‌నగర్‌లో బీజేపీ కార్పొరేటర్‌ను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వలేదనే కారణంతో ఓ దివ్యాంగుడి ఇంటి కూల్చివేతకు నోటీసులు ఇచ్చారని, దీంతో మనస్తాపానికి గురైన బాధితుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో బీజేపీ కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో నిర్వహించారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వర్గాల వివరణ, వాస్తవ పరిస్థితులు పూర్తిస్థాయిలో వెలుగులోకి రావాల్సి ఉంది.

కార్పొరేటర్ లక్ష్యంగా రాజకీయ వ్యూహమా..?

కిసాన్‌నగర్ ఘటనతో నగరంలో కొత్త రాజకీయ చర్చ మొదలైంది. ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు చేయడం, వారిని నిరసనల ద్వారా లక్ష్యంగా చేసుకోవడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయా? లేక నిజంగానే ప్రజా సమస్యపై పోరాటం జరుగుతోందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒక కార్పొరేటర్ వ్యవహారాన్ని రాజకీయ అంశంగా మార్చి పార్టీలు పరస్పరం బలప్రదర్శనకు దిగుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం కంటే రాజకీయ ఆధిపత్యమే ప్రధాన అజెండాగా మారుతోందన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.

కమలం దూకుడు అభివృద్ధే ప్రధాన అస్త్రం

కరీంనగర్ కార్పొరేషన్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, బాధ్యతలు చేపట్టిన తర్వాత బీజేపీ మరింత దూకుడు పెంచింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ నగర అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వరుస కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నవంబర్ 9న మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రాంనగర్‌లో రూ.1.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని బండి సంజయ్ విమర్శిస్తున్నారు. కరీంనగర్‌కు కేంద్రం నుంచి రూ.1,500 కోట్ల నిధులు తీసుకొచ్చామని, అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కరీంనగర్‌లో మహా పాదయాత్రలో పాల్గొననున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి పలువురు మాజీ నేతలు బీజేపీలో చేరడం కూడా రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపుతోంది...

కారు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదా.

కరీంనగర్ నియోజకవర్గం లో బలమైన నాయకుడిగా ఉ న్నమాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తన రాజకీయ పట్టును నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవల నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.గంగుల కమలాకర్ సైతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరీంనగర్ అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని ప్రశ్నిస్తున్నారు. కిసాన్‌నగర్ ఘటనను తెరపైకి తీసుకొచ్చి బీజేపీ కార్పొరేటర్‌పై నిరసనకు దిగడం ద్వారా స్థానికంగా పార్టీ శ్రేణులను సమీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

అధికార కాంగ్రెస్ నగరంలో పట్టు కోసం ఆరాటం

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కకపోవడం రాజకీయంగా సవాలుగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నగర అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరోవైపు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బీజేపీ, బీఆర్ఎస్ నేతల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో రెండు పార్టీలు రాజకీయ ఘర్షణలకు కారణమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, లబ్ధిదారుల గృహప్రవేశాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది...

అభివృద్ధి ఎవరి ఖాతాలోకి..

ప్రస్తుతం కరీంనగర్ రాజకీయ ముఖచిత్రం ప్రత్యేకంగా కనిపిస్తోంది. నగర మేయర్ పీఠం బీజేపీ చేతిలో ఉండగా, ఎమ్మెల్యే స్థానం బీఆర్ఎస్ వద్ద ఉంది. ఎంపీగా బీజేపీకి ప్రాతినిధ్యం ఉండగా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ మూడు రాజకీయ శక్తులు ఒకే నగరంలో భిన్నమైన అధికార కేంద్రాలుగా ఉండటంతో అభివృద్ధి పనులకు ఎవరు నిధులు



స్మార్ట్ యుగంలోనూ

మూఢనమ్మకాల మత్తు...

జమ్మికుంటలో జోరుగా తాయత్తుల దందా...!

అమాయకత్వమే పెట్టుబడిగా అక్రమ వ్యాపారం

టెక్నాలజీ ఎంత పెరిగినా మారని ప్రజల ఆలోచనా తీరుపై మేధావుల ఆందోళన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: మనిషి అంతరిక్షంలోకి దూసుకు పోతున్నాడు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రపంచమే అరచేతిలోకి వచ్చేసింది. వైద్య, సాంకేతిక రంగాల్లో ఊహించని విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇంతటి ఆధునిక జనరేషన్‌లోనూ కొందరు ప్రజలు ఇంకా మూఢనమ్మకాల ఊబిలోనే కూరుకుపోతుండటం విస్మయానికి గురిచేస్తోంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఓ మసీదు సమీపంలో సాగుతున్న తాయత్తుల దందా ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

భయమే పెట్టుబడి... నమ్మకమే ఆయుధం..!

స్థానికంగా ఉంటున్న ఓ వ్యక్తి ప్రజల అమాయకత్వాన్ని, వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని తాయత్తుల వ్యాపారానికి తెరలేపాడు. కుటుంబ కలహాలు, దీర్ఘకాలిక అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులు వంటి ఎలాంటి సమస్యకైనా తన తాయత్తులతో పరిష్కారం లభిస్తుందని నమ్మబలుకుతున్నాడు. కష్టాల్లో ఉన్న ప్రజలు తమ సమస్యల నుంచి బయటపడటానికి శాస్త్రీయ మార్గాలను, వైద్యులను ఆశ్రయించాల్సింది పోయి.. ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ప్రస్తుత సమాజంలో చదువుకున్న వారు సైతం ఇలాంటి బాబాలు, గురువుల వలలో పడుతుండటంపై మేధావి వర్గాలు, హేతువాదులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

మానసిక బలహీనత...

మనిషి తన సమస్యలకు తక్షణ పరిష్కారం వెతుక్కునే క్రమంలోనే ఇలాంటి మూఢనమ్మకాల వైపు మొగ్గు చూపుతాడని మానసిక నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలకు సరైన వైద్యం, ఆర్థిక ఇబ్బందులకు ప్రణాళికాబద్ధమైన శ్రమ మాత్రమే పరిష్కారం చూపుతాయి తప్ప.. లోహపు రేకులు, దారాలతో కట్టే తాయత్తుల్లో ఎలాంటి అతీత శక్తులు ఉండవని విజ్ఞాన శాస్త్రం స్పష్టం చేస్తోంది. ప్రజల వ్యక్తిగత విశ్వాసాలను గౌరవించాల్సిందే కానీ, ఆ విశ్వాసాలను అడ్డం పెట్టుకొని దోపిడీకి పాల్పడితే మాత్రం ఉపేక్షించకూడదని స్థానిక విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు. అసలు తాయత్తుల పేరుతో ఇప్పటివరకు ఎంతమందిని మోసం చేశాడు...? ఎంత మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడు....? దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా....? అనే కోణంలో పోలీసు, రెవెన్యూ అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని జమ్మికుంట ప్రజలు కోరుతున్నారు. అమాయక ప్రజలను నిలువునా ముంచుతున్న ఇలాంటి మూఢనమ్మకాల వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెస్తున్నారు? ఎవరు అడ్డుపడుతున్నారు? అన్న అంశాలపై రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి.రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటరు జాబితా సవరణ, స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజాప్రతినిధుల వ్యవహారాలు ప్రధాన అస్త్రాలుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బీజేపీ తన మేయర్ పీఠాన్ని రాజకీయ బలంగా మార్చుకోవాలని చూస్తుండగా.. బీఆర్ఎస్ తన ఎమ్మెల్యే స్థానాన్ని, పాత పట్టును నిలబెట్టుకోవాలని భావిస్తోంది. కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ అధికారాన్ని స్థానిక రాజకీయ బలంగా మార్చుకునే ప్రయత్నంలో ఉంటూ అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నిస్తుంది ..ప్రజలకు కావాల్సింది అభివృద్ధి, సమస్యల పరిష్కారం.కరీంనగర్‌లో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. బీజేపీ కార్పొరేటర్‌పై వచ్చిన ఆరోపణలు, బీఆర్ఎస్ నిరసనలు, కాంగ్రెస్ విమర్శలు.. ఇలా ప్రతి పరిణామం రాజకీయ రంగు పులుముకుంటోంది. అయితే ఈ పోరులో నగర సమస్యలు పక్కకు వెళ్లిపోకూడదన్నది ప్రజల అభిప్రాయం. రాజకీయ ఆధిపత్యం కోసం పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, ప్రజా సమస్యలను పరిష్కరించడంపైనే నాయకులు దృష్టి పెట్టాలని నగరవాసులు కోరుతున్నారు.మొత్తంగా కరీంనగర్‌లో ప్రస్తుతం జరుగుతున్నది కేవలం మూడు పార్టీల మధ్య రాజకీయ పోరు మాత్రమే కాదు.. నగరంపై ఎవరి పట్టు నిలుస్తుందనే ఆధిపత్య సమరం. కిసాన్‌నగర్ ఘటన ఈ పోరుకు మరింత ఆజ్యం పోసింది. ఈ రాజకీయ వేడిలో పైచేయి ఎవరిదన్నది పక్కన పెడితే.. చివరకు అభివృద్ధి విషయంలో ఎవరు తమ మాట నిలబెట్టుకుంటా రో ఏ రాజకీయ, పార్టీ ప్రజల మద్దతు పొందుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

నేరాల కట్టడికి విస్తృత నాకాబందీ

ప్రధాన కూడళ్లలో పోలీసుల ముమ్మర తనిఖీలు..

అనుమానితులపై ప్రత్యేక నిఘా

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం రాత్రి నగరంలోని ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాల్లో విస్తృతంగా నాకాబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.పోలీసులు వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, నంబర్ ప్లేట్లను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పలుచోట్ల డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గుర్తించారు.

క్షేత్రస్థాయిలో సీపీ పరిశీలన

పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి నాకాబందీ, వాహన తనిఖీలను పరిశీలించారు. తనిఖీల తీరును, పోలీసుల బందోబస్తును సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ నిఘాను మరింత పెంచాలని ఆదేశించారు.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను నిరంతరం గమనించాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆకస్మిక తనిఖీలు కొనసాగించాలని స్పష్టం చేశారు.

సమాచారం ఇస్తే వెంటనే స్పందన

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కార్యకలాపాలను గమనించిన వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.నాకాబందీ, వాహన తనిఖీల్లో ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి టి. సురేందర్ కుమార్ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తకాల ప్రదర్శన

పెద్దపల్లి, ప్రభాతవార్త: పుస్తక పఠనాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి టి. సురేందర్ కుమార్ సూచించారు. పుస్తకాలు విజ్ఞానాన్ని అందించడంతో పాటు వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన, పెద్దపల్లి సీఆర్‌పీ బాలసాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం. కనక లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథపాలకురాలు బి. కవిత, గ్రంథపాలకుడు యూనుస్ ఖాద్రి, సిబ్బంది సీహెచ్ స్వరూప, ఆర్. సంపత్, సదానందం, ఎం.డి. షేర్ ఖాన్, పాఠకులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం..
ఆటపాటలతో సందడి

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్ (సెంటర్ ఏరియా-7) అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ ఆలేఖ్య ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ పర్యవేక్షణలో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి విద్యాబాట పట్టించారు. అనంతరం చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని పిల్లలతో కేక్ కట్ చేయించారు. చిన్నారులు ఆటపాటలు, నృత్యాలతో ఉత్సాహంగా గడిపారు. అంగన్వాడీ కేంద్రంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ముంజం రమాదేవి, ఆయా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





కమాన్‌ను రాత్రికి రాత్రే తొలగించడం పట్టణ వారసత్వాన్ని కనుమరుగు చేయడమే వందేళ్ల చరిత్రకు ప్రతీకైన కమాన్‌ను మళ్లీ నిర్మించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణ చారిత్రక గుర్తింపును ప్రతిబింబించే వందేళ్ల చరిత్ర కలిగిన కమాన్‌ను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించడం సరైన చర్య కాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి అన్నారు. పట్టణ స్వాగత తోరణంగా పేరొందిన ఈ కట్టడాన్ని రాత్రికి రాత్రే తొలగించడం ద్వారా చారిత్రక వారసత్వాన్ని దెబ్బతీశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. కమాన్ తొలగింపును నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆదివారం కమాన్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. తొలగించిన స్థలంలో కాకతీయుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన కమాన్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ వారసత్వ పరిరక్షణతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపైనా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

మున్సిపల్ శాఖ నిర్లక్ష్యంతో పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. శిలాఫలకాల ఏర్పాటుపై చూపుతున్న ఆసక్తిని బైపాస్ రోడ్డు, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాలపైనా చూపించాలని సూచించారు. ప్రచారానికి బదులుగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ అధికారులు పాలకుల కోసం పనిచేస్తున్నారా, ప్రజల కోసం పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పటికీ అధికారులు తమ విధులు, బాధ్యతలను విస్మరించకూడదని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ నిరసనలో బీజేపీ నేతలు కావేటి రాజగోపాల్, రాజం మహంత కృష్ణ, పిట్ట వినయ్, గద్దల రాజు, అమరబండ సతీష్, కొలీపాక శేఖర్, అమరగొండ ప్రదీప్, బిరుదు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

గిరిబాబు మృతి తీరని లోటు...

కళాశ్రీ అధినేత గుండేటి రాజు...

ప్రముఖ నటుడు గిరిబాబు మృతి పట్ల సంతాపం...



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ విలక్షణ నటుడు గిరిబాబు మృతి పట్ల జగిత్యాల కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక కళాశ్రీ ఈశ్వరమ్మ కళా పీఠం అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో జగిత్యాలలో ఆదివారం సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 600కు పైగా చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన గొప్ప నటుడు గిరిబాబు అని కొనియాడారు. ఆయన మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం గిరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళా పీఠం సభ్యులు అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత,మద్దెల సరోజన, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, ములస్థం లావణ్య స్థానిక కళాకారులు పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



మృతుడు యూసఫ్ అజాదుకు నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని ఈద్గా సమీపంలో గతంలో ఐదు సార్లు జగిత్యాల ఇస్లామీయ సదర్‌గా మరియు రెండుసార్లు కౌన్సిలర్‌గా ఒకసారి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యూసుఫ్ ఆజాద్ మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి యూసఫ్ ఆజాద్ రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అలంకరించిన చాలా సాధారణమైన జీవితాన్ని గడిపారని అన్నారు..తను ఒక స్నేహశాలి అని ప్రతి ఒక్కరికి స్నేహభావంతో ఏ పనైనా అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేవారు యూసఫ్ ఆజాద్ మరణం చాలా బాధాకరం అన్నారు.. తన మరణం మాకు తీరని లోటు అని తెలిపారు

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిని సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మూడవసారి నియామకమైన కర్రసత్య ప్రసన్నా రెడ్డి ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కర్ర సత్య ప్రసన్నారెడ్డిని ఘనంగా సన్మానించి సత్కరించారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను మరింత పటిష్ట పరిచి మహిళలను కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైపు మళ్ళించి రాబోయే రోజుల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసి ముందుకు సాగాలని సత్య ప్రసన్నారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ తిప్ప శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మంత్లీ సీజన్ టికెట్ ప్రయాణికులకు 9 అదనపు సౌకర్యాలు, ప్రత్యేక రాయితీలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ కల్పిస్తున్న 9 అదనపు సౌకర్యాలు, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవారి పాసులకి దూర పరిమితులు లేకుండా ఎంత దూరమైనా ప్రయాణించే అవకాశం ఉందని, టోల్ చార్జీలు 25 రోజులకు బదులు 20 రోజుల వరకు లెక్కింపు జరుగుతుందన్నారు. డీలక్స్, ఈ డీలక్స్ బస్సులకి కూడా నెలవారి సీజన్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని, హైదరాబాద్ వరంగల్, నిజామాబాద్ నల్గొండ, కరీంనగర్ పట్టణాల్లో జరిగే సిటీ బస్సుల్లో ఆదివారం రోజున ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. పల్లె వెలుగు తీసుకున్న సీజన్ టికెట్ ప్రయాణికులు 20/ అదనపు చార్జితో ఎక్సెస్ లో



ప్రయాణించే అవకాశం, ఎక్సెస్ సీజన్ టికెట్ తీసుకున్న ప్రయాణికులు డీలక్స్, ఈ డీలక్స్ లలో 20/ అదనం చార్జితో ప్రయాణం చేయవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మీ నెలవారి సీజన్ టికెట్ రూట్ కాకుండా వేరే రూట్లో ప్రయాణం చేసినప్పుడు సూపర్ లగ్జరీ, ఆపై ప్రాథమిక బస్సులలో 10!! రాయితీ, 2 నెలల ఎం ఎస్ టి కి అదనంగా ఐదు రోజులు, 3 నెలల ఎం ఎస్ టి కి 10 రోజులు కల్పించబడునన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఎం ఎస్ టి ఛార్జీ, టోల్ చార్జీలను 20 రోజులకు బదులుగా 15 రోజులకు మాత్రమే లెక్కించబడునన్నారు.

వయో వృద్ధులను విస్మరిస్తే జైలుకే

కోరుట్ల, ప్రభాతవార్త :

వయో వృద్ధులైన కన్న తల్లి దండ్రులను నిరాధరణకు గురిచేసే కొడుకులు, కూతుర్లు, కోడళ్ళు చట్టం ప్రకారం జైలు శిక్ష పడే వీలుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. కోరుట్ల డివిజన్ లోని కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి డివిజన్ల మండలాలకు చెందిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు, కూతుర్లు, కోడళ్ళ కు ఆదివారం కోరుట్ల సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం ఆవరణలో హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం లు కౌన్సిలింగ్ నిర్వహించారు. వృద్ధుల చట్టం శిక్షలను, వారు తల్లి దండ్రుల నుంచి పొందిన ఆస్తులు తిరిగి వారి పేరిట మార్చే వీలుందని వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రులను పోషణ, రక్షణ బాగోగులు మా భాధ్యతేనని, కేసులు పెట్టావద్దని కోరుతూ అసోసియేషన్ కు అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు. తమ కుటుంబాలకు భోజన సౌకర్యం కల్పించి సమస్యలు పరిష్కరించిన సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, పబ్బా శివానందం లకు ఆ వృద్ధ తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్, కోశాధికారి ఎన్. లక్ష్మినారాయణ, గుంటుక సాంబ మూర్తి, అల్లూరి బాపు రెడ్డి, వెంకటేశ్వర రావు, పీసరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గోఆడారిత వ్యవసాయ క్షేత్ర ఆవిష్కరణ..

మేడిపల్లి :: మండల కేంద్ర అనుబంధం గా గ్రామ శివారులో గల గోశాల వ్యవసాయ క్షేత్రంలో గో ఆధారిత సమీకృత వ్యవసాయ క్షేత్రం ఆవిష్కరణ కార్యక్రమంఆదివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ఉత్పత్తుల తయారీ, ప్రకృతి వ్యవసాయం గురించి తోడ్పడుపై ఈ గో ఆధారిత సమీకృత వ్యవస్థ పని చేస్తుందని తెలియజేశారు. గోశాల వ్యవసాయ క్షేత్రంలో హోమం, గోపూజలు నిర్వహించి నూతనంగా నిర్మించిన గోశాల షెడ్డు, గో ఆదారిత ఉత్పత్తుల నిల్వ కోసం గోదాం, గోశాల వ్యవసాయ క్షేత్రంలో పట్టు పరిశ్రమ నిర్మాణం కోసం, కొంత భాగంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల మొక్కలకు డ్రిప్ ఇరిగేషన్, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు చేతుల మీదుగా ప్రారంభించి, సురభి గోశాల కమిటీ తరపున దాతలకు శాలువాతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో సురభి గోశాల అధ్యక్షులు శ్రీ తురగా రాజి రెడ్డి దాతలు, గోశాల కమిటీ సభ్యులు ప్రకృతి వ్యవసాయ రైతులు, గో భక్తులు వివిధ ధార్మిక క్షేత్రాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బిర్సా ముండా స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం పోరాడాలి

-గూగులోతు కిషన్ నాయక్

మహబూబాబాద్ టౌన్,నవంబర్15,ప్రభాతవార్త:

ఆదివాసుల పోరాట స్ఫూర్తి దాత బిర్సా ముండా జయంతి సందర్భంగా దళిత గిరిజన మహిళ సంఘాల సారథ్యంలో పట్టణంలోని మంద కొమురమ్మ కాలనీలో బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా నాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో భూమికోసం భుక్తికోసం పేదప్రజల విముక్తికోసం అడవిలో ఉన్న ఆదివాసులకు సర్వ హక్కులు ఉండాలని గెరిల్లా పోరాట ఉద్యమం ద్వారా తిరుగుబాటు చేశారని గుర్తుచేశారు. సంతాల్ విప్లవం, చవ్వాల్ కోల్ విప్లవం అడవి పై సర్వహక్కుల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. పేదరికం అమాయకత్వం, బానిసత్వం అజ్ఞానంలో ఉన్న అడవి బిడ్డల విముక్తి కోసం జార్ఖండ్, బీహార్, ఒడిస్సా మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ అనేక రాష్ట్రాల్లో జల్ జంగిల్ జమీన్ విముక్తి ఉద్యమాలు నిర్వహించారన్నారు. బిర్సా ముండా భగవాన్ బిర్సా ముండగా అందరి గుండెల్లో నిలిచిపోయిన స్ఫూర్తి దాత అని ఈరోజు పార్లమెంట్లో ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. బిర్సా ముండా పేరుమీద విమానాశ్రయాలు, జైలు నిర్మించడం జరిగిందని, ఇది



దేశానికే గర్వకారణమని స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం చట్టాలు అమలు కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, మహాజన మహిళా మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎండి.రజియా, వివిధ గ్రామాల సర్పంచులు ఇందిరానగర్ సర్పంచ్ ఎండి.షరీఫ్, సర్వపురం సర్పంచ్ లకావత్ బాలాజీ, బయ్యారం చర్లపల్లి సర్పంచ్ బాలకృష్ణ, రంగాపురం ఎంపీటీసీ భూక్య లింగ్యా, మాస్సింగ్, ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ మండల ఇన్చార్జి ఈదురు సైదులు మాదిగ, మాలోతు చంద్రశేఖర్, మాలోతు శారద, జ్యోతి సోని తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ మహిళకు ఉపాధి మార్గం చూపిన విద్యా ఫౌండేషన్

బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్15:

బయ్యారం మండలానికి చెందిన నిరుపేద దివ్యాంగురాలికి స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో వరంగల్‌కు చెందిన విద్యా ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది. బయ్యారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పొడుగు మాధవికి ఫ్యాన్సీ స్టోర్ ఏర్పాటు చేసుకునేందుకు రూ.30 వేల చెక్కును అందజేసింది. పోలియో కారణంగా రెండు కాళ్లు చచ్చుబడినప్పటికీ వైకల్యాన్ని అధిగమించి మాధవి ఉన్నత విద్యను అభ్యసించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ పూర్తి చేశారు. అయితే ప్రభుత్వం అందించే దివ్యాంగుల పింఛన్ మినహా జీవనోపాధికి మరో ఆధారం లేదని తెలుసుకున్న విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ స్పందించి ఈ ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవి వంటి ఉన్నత విద్యావంతులైన దివ్యాంగులను ప్రభుత్వం ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సహాయానికి



తోడ్పాటు అందించిన దాత కుందావజ్జుల కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు కాంచనపల్లి అనిత, బాహుసింగ్, రషీదాబేగం, సంధ్య, లాస్య, వనిత తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన అజార్



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని కిసాన్ షాపింగ్ మాల్ ఎదుట ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువకుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనను గమనించిన తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు అజార్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదంలో గాయపడిన యువకుడికి సకాలంలో వైద్యం అందించాలనే ఉద్దేశంతో వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, యువకుడిని ఆసుపత్రికి తరలించేలా సహకరించారు. పదవులు, హోదాల కంటే ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే గొప్ప మానవత్వమని అజార్ అన్నారు

నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న సురభి నవీన్



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ బిజెపి సీనియర్ నాయకులు సొరుపాక సంపత్ కూతురు నిశ్చితార్థం వేడుకలు కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట లోని గోసంగి కుల సంక్షేమ సంఘంలో జరిగాయి. ఈ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిజెపి కౌన్సిలర్లు, బిజెపి, బిజేవైఎం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప దేవాలయ అధ్యక్షునిగా అంబటి శ్రీనివాస్

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ఆలయ వ్యవస్థాపక శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రాల నారాయణగురుస్వామి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశములో 2024 26 ఆదాయ, వ్యయాలు పరిశీలించి, ఆమోదించారు. అనంతరం సభ్యులంతా ఆలయ అధ్యక్షునిగా అంబటి శ్రీనివాస్ ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ 5కోట్ల వ్యయంతో ఆలయ ఆవరణలో ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీశివాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తానని, నిర్మాణ పనులు ప్రారంభమైనందున దాతలు, కమిటి సభ్యులు తమవంతు సహకారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు మంచాల సుధాకర్, రాజలింగం, గడ్డం మధు, గాజెంగి లక్షి స్థపతి, జుంబర్తి రమేష్, కాసు క్రాంతి, గ్యాద సాయి, దగ్గుల నర్సయ్య కుందారపు జితేందర్, ఒడ్నాల రాకేష్, శ్రీరాముల శ్రీనివాస్, శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.



కొండగట్టులో ఆరు దశాబ్దాల తర్వాత అపూర్వ ఘట్టం...

వైభవంగా హనుమంతుడి చందనోత్సవానికి అంకురార్పణ,,,

దేశ నలు దిశలా కొండగట్టు అంజన్న కీర్తి చాటాలి

శ్రీ స్వామి వారి నిజరూప దర్శనానికి భక్తులు భారీగా తరలి రావాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆరు దశాబ్దాల అనంతరం ఆదివారం శ్రీ స్వామి వారి చందనోత్సవ వేడుకలు రుత్విక్కులు, వేద పండితులు ,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా మొదలయ్యాయి, ఈ సందర్భంగా శ్రీ స్వామి వారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనాలను నిలిపివేశారు, బాలలయంలో కలపతో ఏర్పాటు చేసిన శ్రీ స్వామివారి విగ్రహం వద్ద ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం, యాగశాలలో ప్రత్యేక హోమంలతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు, కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొండగట్టు అంజన్న స్వామి కీర్తి దేశ నలుమూలలా వ్యాపించాలని ఆకాంక్షించారు. ఇంతటి అరుదైన చందనోత్సవ మహోత్సవం నిర్వహించుకునే అవకాశం ఎమ్మెల్యేగా తనకు లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈనెల 20 వరకు చందనోత్సవం తొలగింపు కార్యక్రమం



జరుగుతుందని, 21 నుంచి వచ్చే నెల 29 వరకు భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని భక్తులంతా పెద్ద సంఖ్యలో కొండగట్టుకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చందనోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. డిసెంబర్ 29వ తేదీలోగా ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు తమ వీలును బట్టి శ్రీస్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండగట్టుకు విచ్చేసి స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవడంతో పాటు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతారని కూడా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనతో కొండగట్టు ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు, అభివృద్ధి పనులకు మార్గం సుగమమవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.సుమారు ఆరు దశాబ్దాల తర్వాత లభించిన ఈ చందనోత్సవ మహోత్సవ అవకాశాన్ని భక్తులందరూ అదృష్టంగా భావించాలని, ఈ అరుదైన వేడుకల్లో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. కొండగట్టు క్షేత్ర విశిష్టత,శ్రీ అంజన్న స్వామివారి మహిమను దేశవ్యాప్తంగా చాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఇంతటి మహత్కార్యం జరుపుకోవడం భక్తులందరికీ ఎంతో అదృష్టమని,శ్రీ రామ భక్తుడైన హనుమంతుని నిజరూప దర్శనం చేసు కొనే అదృష్టం కలగడం మహాభాగ్యంగా వర్ణించారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్, చిరంజీవి, స్థానా చార్యులు కపిందర్, ఏ ఈ ఓ హరిహరనాథ్ సూపర్డెంట్లు సునీల్, అశోక్, లక్ష్మారెడ్డి ధర్మేందర్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు,



ఆరోగ్యమే మహాభాగ్యం..

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఆరోగ్యమే మహా భాగ్యం... వ్యాధి నిర్ధారణ ప్రాధాన్యత తో నివారణ సాధ్యం. అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ గీత విద్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపాస్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈరోజుల్లో ఆరోగ్యమే మహా భాగ్యం అని ఆరోగ్య పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ అవుతుందని అన్నారు. రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుంది అని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్ ప్రశాంత్ రావు టీపాస్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ రావు రాజేష్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ ఐఎంఏ కార్యదర్శి డా.రమేష్ ,మోర హన్మండ్లు పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల ముకుందం ,రాష్ట్ర బాధ్యులు నరేందర్ రావు , ఎంఈఓరాజా సింహా రావు, నాయకులు దేవయ్య మల్హార్ రావు,ఆరుముళ్ళ పవన్,కో ఆప్షన్ ఇర్ఫాన్, రాజేందర్, రహీమ్,ఉపాధ్యాయులు, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి ప్రివెంటివ్ క్లినిక్,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 18మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్, లచ్చక్కపేట మాజీ సర్పంచ్ రమణ రావు,నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోతారంలో ఉచిత వైద్య శిబిరం

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం పోతారం గ్రామపంచాయతీలో ఆదివారం జగిత్యాల కు చెందిన కామాక్షి, సాయిని ప్రైవేట్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ ఆరోగ్య సమస్యలు కలిగిన వారిని వైద్యులు పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు, గ్రామంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వ హించి మందులు అందజేసినందుకు కామాక్షి హాస్పిటల్ వైద్యులు మోనిక రాజ్ సాయిని, సాయిని డెంటల్ హాస్పిటల్ వైద్యులు అభిషేక్ రాజ గోపాల్ రావు, హైమా రావు సాయినిలను గ్రామ సర్పంచ్ కొండ పలకల గోదా దేవి, మాజీ జెడ్పిటిసి రామ్ మోహన రావు లు అభినందించారు, కార్యక్ర మంలో వరుణ్ రావు, వేణుగోపాల్ రావు, కోరే గంగయ్య, ముస్కే ర్నాజ పాల్గొన్నారు,



ఆపదలో ఉన్న వారికి వాకర్స్ అసోసియేషన్ అండ..

ఇద్దరు బాధితులకు రూ.16 వేల ఆర్థిక సహాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యం, ప్రమాదాల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు బాధితులకు రూ.16 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్‌కు చెందిన మంగళ రాము క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఖో ఖో క్రీడాకారుడు ఇక్బాల్ గాయపడ్డారు. వీరి పరిస్థితిని తెలుసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు స్పందించి, ఇరువురికీ కలిపి రూ.16 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనారోగ్యం, ప్రమాదాల సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడం ఎంతో అవసరమని తెలిపారు. ముమ్ముందు కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి కామిని శ్రీకాంత్, సభ్యులు కొమురవెల్లి భాస్కర్, పల్ల సురేష్, రాజేంద్ర ప్రసాద్, ఉల్లంగుల శ్రీనివాస్, ఎనగందుల మల్లేశం, కోడెం అజయ్, వల్స మల్లేశం, పైడ ఆంజనేయులు, కట్ల రాజమోళి, సుంక వేణు, మహమ్మద్ ఖాసీం, దూడం లింగమూర్తి, శ్రీగిరి సుధాకర్, కామిని వెంకటేశం, రామ కృష్ణ, దేవరకొండ ప్రకాష్, రాఘవులు, జగన్, గెల్లు మధుకర్, బూడిద స్వామి, ఎలగందుల ఎల్లయ్య, కోయ్యడ సంతోష్, ఎం.డి. ముస్తఫా, సిరిపురం రమేశ్, రాజు, తిరుపతి, సలకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేత్ర స్కిన్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

220 మందికి పరీక్షించి ఉచితంగా మందుల పంపిణీ, చర్మ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించిన డాక్టర్ హర్షిణి,

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త జగిత్యాల జిల్లా కోడిమ్యాల గ్రామంలో నేత్ర స్కిన్ హాస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత చర్మ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామ సర్పంచ్, పాలకవర్గం, కోడిమ్యాల గ్రామీణ వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 220 మందికి చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ హర్షిణి పెనాల ఎండీ, డీడీవీఎల్, కాస్మెటిక్ సర్జన్ పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షిణి మాట్లాడుతూ.. చలికాలంలో వాతావరణ మార్పుల కారణంగా చర్మం పొడిబారడం, దురద, అలర్జీలు తదితర చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యం రమేష్, సంపత్ కుమార్, సుభాన్, వంశీ తెలిపారు. శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామీణ వైద్యులు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముందు ముందు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించి పేద, మధ్య తరగతి ప్రజలకు చర్మ సంబంధిత వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీవన్ రెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ప్రవీణ్, సురేందర్, శ్రీనివాస్, మధు, నరేష్ గ్రామ పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

కవితమ్మను విమర్శించే ముందు ఆర్ఎస్ ప్రవీణ్ తన గతాన్ని గుర్తు చేసుకోవాలి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవితమ్మను విమర్శించే ముందు ఆర్ఎస్ ప్రవీణ్ తన గత రాజకీయ వ్యవహారాలను గుర్తు చేసుకోవాలని తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ నాయకులు అన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలపై కవిత ప్రశ్నిస్తే ఆమెపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అవినీతిని ప్రశ్నించే వారిపై విమర్శలు చేయడం మానుకుని, నిజంగా అవినీతి జరిగితే ఆధారాలతో బయటపెట్టాలని సవాల్ విసిరారు.మెట్‌పల్లి పట్టణంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి, దళిత యువత భవిష్యత్తు గురించి మాట్లాడే ఆర్ఎస్ ప్రవీణ్ గతంలో దళిత నిరుద్యోగ యువతను సమావేశాలు, కార్యక్రమాల పేరుతో తిప్పుకున్నారని ఆరోపించారు. ఉపాధి లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఏం చేశారని ప్రశ్నించారు. దళిత బిడ్డలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.కొండపోచమ్మ



ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భావిస్తే విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, అంతేకానీ విలేకరుల సమావేశాలు పెట్టి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. కవితమ్మను విమర్శించే ముందు ఆర్ఎస్ ప్రవీణ్ తన గత రాజకీయ వ్యవహారాలపై సమాధానం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి సంజీవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుఖేందర్ గౌడ్, అధ్యక్షుడు అడ్లగట్ట సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి చెట్లపల్లి మీనా, మెట్‌పల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రీతి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొలిచెల్మెల లత, కోరుట్ల మండల మహిళా అధ్యక్షురాలు విజయ, వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పించడమే క్లబ్ లక్ష్యం

లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త

:ప్రజలకు కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం ద్వారా ఎంపికైన 33 మందికి కరీంనగర్లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు పూర్తయ్యాయి. చికిత్సలు పూర్తికావడంతో 33 మంది ఇబ్రహీంపట్నం మండలంలోని తమ స్వగృహాలకు ఆదివారం చేరుకున్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలిముల



శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సేవలు అందించడమే క్లబ్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలిముల శ్రీనివాసరావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మకల్ బైపాస్ రోడ్డులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఆరుగురు వ్యక్తుల పట్టివేత.. రూ.15,730 నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త

కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని బొమ్మకల్ బైపాస్ రోడ్డులో లారీ అసోసియేషన్ సమీపంలో నిన్న రాత్రి డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారిలో బావు శ్రీశైలం, మహమ్మద్ మొహినొద్దీన్, మహమ్మద్ సాజిద్, మహమ్మద్ అజీమొద్దీన్, మహమ్మద్ పాషా, మహమ్మద్ షరీఫ్ ఉన్నారు. వారి వద్ద నుంచి పేకాటకు ఉపయోగిస్తున్న రూ.15,730 నగదు, 52 పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం వారిని



అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా నోటీసులు జారీ చేసి రేపు ఉదయం పోలీసుల ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా పేకాట లేదా ఇతర జూద కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసర మైతే హిస్టరీ షీట్లు కూడా తెరుస్తామని తెలిపారు. ప్రజలు ఎక్కడైనా పేకాట లేదా ఇతర జూద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే కరీంనగర్ రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

చనిపోయేలోపైనా తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళా ఉద్యమకారిణి రాజేశ్వరి ఆవేద

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త

కరీంనగర్ రూరల్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న చేగుర్తి గ్రామానికి చెందిన మహిళా ఉద్యమకారిణి రాజేశ్వరి ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. తన జీవితకాలంలోనైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు .తెలంగాణ ఉద్యమ సమయంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించినప్పటికీ కేసీఆర్ పిలుపు, గజ్జెల కాంతం పిలుపు, కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలోని తెలంగాణ జాగృతి పిలుపు మేరకు గ్రామానికి చెందిన తోటి మహిళలతో కలిసి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నానని తెలిపారు. ఈ క్రమంలో పోలీసుల చేత అరెస్టు కూడా అయ్యానని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ శ్రమను, సమయాన్ని, జీవితాలను అంకితం చేసినప్పటికీ నేడు కనీస ఆర్థిక భరోసా లేక కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో పాటు ఆయాసంతో కనీసం మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నానని కన్నీటి పర్యంతమయ్యారు."నేను చనిపోయేలోపైనా తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి. కనీసం మా జీవితకాలంలోనైనా ప్రభుత్వ గుర్తింపు లభించి ఆర్థికంగా సహాయం అందిస్తే ఎంతో మేలు జరుగుతుంది" అని రాజేశ్వరి ప్రభుత్వాన్ని



వేడుకున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించాలితెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి తగిన గౌరవం కల్పించాలని, ముఖ్యంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళా ఉద్యమకారులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించడంతో పాటు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని వారి జీవిత చరమాంకంలోనైనా ప్రభుత్వం ఆదుకొని గౌరవప్రదమైన జీవితం కల్పించాలని రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెట్‌పల్లి వార్త



గల్ఫ్‌లో మృతి చెందిన అరె లింగం కుటుంబానికి ఆర్థిక సహాయం

మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త



:గల్ఫ్ దేశంలో మృతి చెందిన అరె లింగం కుటుంబాన్ని ఆదుకునేందుకు మెట్ పల్లి పట్టణానికి చెందిన తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం జగిత్యాల పట్టణంలో మృతుడి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల వంజరి సంఘం సభ్యులు నవోతు ఆంజనేయులు, కొండ శ్రీధర్, లవంగ శ్రీను, చిన్న రాజం, నవోతు రవి, బాడంగు శంకర్, పాటరీ రవి తదితరులు పాల్గొన్నారు.

అరుదైన బి నెగటివ్ రక్తాన్ని దానం చేసిన మధుసూదన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలోని అశోక్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫరీద్‌కు అత్యవసరంగా అవసరమైన అరుదైన బి నెగటివ్ రక్తాన్ని మూట మధుసూదన్ దానం చేసి మానవత్వం చాటుకున్నారు.రోగి కుటుంబ సభ్యులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించగా, వారి సమాచారం మేరకు మహాశ్రీ లేడీస్ ఎంపోరియం నిర్వాహకుడు, శాశ్వత రక్తదాత మధుసూదన్ ఆదివారం వెంటనే స్పందించి రక్తదానం చేశారు.ప్రతి మూడు నెలలకోసారి అవసరమైన వారికి రక్తదానం చేస్తున్న మధుసూదన్ సేవలను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అశోక్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, రోగి కుటుంబ సభ్యులు అభినందించారు.

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో టైలర్ షాపు దగ్ధం

గార్ల,నవంబర్15,ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి టైలర్ షాపు దగ్ధమైన విషాద ఘటన గార్ల మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు, షాపు యజమాని తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వాంకుడోత్ బాలు నాయక్ స్థానిక మెయిన్ బజారులో గత కొన్ని సంవత్సరాలుగా వృత్తి పరంగా అద్దే గదిలో కుట్టు మిషన్లు పెట్టుకొని టైలర్ షాప్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాత్రి సమయం వరకు బట్టలు కుట్టి షాపుకు తాళం వేసి వెళ్లడం జరిగిందని, ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి షాపు దగ్ధమైందని కన్నీటి పర్యంతమైనాడు. పాయింట్లు, షర్టులు కలిపి 25 జతలు కుట్టిన డ్రెస్సులు, కాగా కుట్టవల్సిన బట్టలు 15 జతలు ఉన్నాయని, బట్టలు కటింగ్ చేసుకునే టేబుల్, అల్మారాలు,కర్రతో చేసిన కుర్చీలు, కుట్టు మిషన్లు, తదితర టైలర్ షాపుకు సంబంధించిన వస్తువులు కాలీ బూడిదైనాయని, యాభై ఏండ్లు పడిన కష్టానికి ఫలితం కన్నీళ్లే మిగిలాయని, సుమారు 2లక్షల ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎవరు శత్రువులు లేరని, ఎవరిమీద అనుమానం లేదని విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా టైలర్ షాప్ దగ్ధమైందని ఆయన స్పష్టం చేశారు. జరిగిన నష్టానికి నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు. వామ పక్ష పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు సందర్శించి నిరుపేద వాంకుడోత్ బాలు నాయక్ టైలర్ ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

తెలంగాణ అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుంది

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ అభివృద్ధిని బిజెపి అడ్డుకుంటుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూరదేవరాజు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ విదేశీ ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వం చివరి నిమిషంలో వీసాలు రద్దు చేసి, అనుమతి నిరాకరించిందని ఆరోపించారు. బిజెపి నేతలు నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నించే గొంతులను చూసి భయపడుతున్నారని విమర్శించారు. తెలంగాణకు వచ్చే పెట్టుబడులను కంపెనీలను యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ నేత మాత్రమే కాదని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అని బిజెపి



ప్రభుత్వం గుర్తు చేసుకోవాలన్నారు. గతంలో ప్రధాని రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేతగా వాజ్‌పేయిని విదేశీ సదస్సులకు పంపారని గుర్తు చేశారు. మోదీ విదేశాల్లో సదస్సులు పెడితే తప్పు లేనప్పుడు రాహుల్ హైదరాబాద్ వస్తే తప్పేంటి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, మాజీ పీసీసీ కార్యదర్శి గడ్డం నరసయ్య , టౌన్ ఉపాధ్యక్షులు మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ , బొప్ప దేవయ్య, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, తదితరులు నాయకులు పాల్గొన్నారు

ఆదివాసి నవనిర్మాణ సేనా ఆధ్వర్యంలో ఘనంగా బిర్సముండా జయంతి వేడుకలు

వాజేడు ప్రభాత వార్త నవంబర్15:

వాజేడు మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసి నవనిర్మాణ సేన నాయకులు ఆధ్వర్యంలో "బిర్స ముండా" జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివాసి నవనిర్మాణ సేనా సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్ మాట్లాడుతూ బిర్స ముండా జార్ఖండ్ రాష్ట్రంలో కుంటి జిల్లా,ఉలీహతు గ్రామంలో 1875 నవంబర్ 15 న జన్మించి ఆనాడు మన ఆదివాసీలకోసం బ్రిటీష్ వలసపాలన,జమీందారీ వ్యవస్థ ,దోపిడి మరియు బలవంతపు వెట్టిశాకిరికి వ్యతిరేకంగా గెరిల్లా పోరాటాన్నీ నడిపారు అని అన్నారు. బిర్స ముండా పోరాటం ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం 1908 లో చోటా నాగపూర్ కౌలుదారు చట్టాన్ని తీసుకువచ్చింది.దీని వలన గిరిజనుల భూములను గిరిజనేతరులకు బదిలీ చేయకుండా రక్షణ లభించిందని ఆయన అన్నారు.అలాగే మనం కూడా పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమాన్ని ప్రతిగూడెనికి వెళ్ళి ఆదివాసీలందరిని అవగాహన పరచి ఆదివాసి చట్టాలను అమలుపరిచే వరకు గెరిల్లా లాంటి పోరాటాలు చేసి మా హక్కులు మేము



సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్, ఏ ఎన్ ఎస్ వాజేడు మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్, నాయకులు పాయం శివాజి,నాగలక్ష్మి ,ఉయిక పార్వతీ,ఉయిక సత్యబాబు, ఉయిక రమేష్,బొగ్గుల సూరిబాబు,ఉయిక శివ, పాయం శశిధర్,జెస్సిత,అభిజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

మండల రెడ్డి సంఘం మహిళా అధ్యక్షురాలిగా సూది రెడ్డి జయమ్మ ఏకగ్రీవ ఎన్నిక!

నూతన కమిటీ ఏర్పాటు..

సంఘం ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తానని జయమ్మ వెల్లడి

గోవిందరావుపేట, ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండల రెడ్డి సంక్షేమ సంఘానికి నూతన మహిళా అధ్యక్షురాలిగా సూది రెడ్డి జయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చల్వాయి సోమలగడ్డ క్రాస్ పరిధిలోని పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు.జిల్లా గౌరవ అధ్యక్షులు బి.జె. కొమురెల్లి భూమిరెడ్డి, రెడ్డి సంధ్యారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించగా, బుద్ధం సుదర్శన్ రెడ్డి, రెడ్డి వాసుదేవ రెడ్డి సమక్షంలో సభ్యులందరూ సూది రెడ్డి జయమ్మను మహిళా మండల అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఏర్పాటుతో సంఘంలో నూతనోత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు సూది రెడ్డి జయమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘం పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని రెడ్డి సంఘం సభ్యులందరినీ ఐక్యం చేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కుల ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా చేసుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు.అదేవిధంగా ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్డి



సామాజిక వర్గానికి సంక్షేమ ఫలాలు అందించాలని గౌరవ అధ్యక్షురాలు గడ్డం పూలమ్మ డిమాండ్ చేశారు.నూతన కమిటీ వివరాలు :గౌరవ అధ్యక్షురాలు: గడ్డం పూలమ్మ, ఉపాధ్యక్షురాళ్లు: లేగల అనిత, బొనగ లక్ష్మి ,ప్రధాన కార్యదర్శి: కందాల పద్మ,కోశాధికారి: ఏనుగు సునీత, ప్రచార కార్యదర్శి :సంకెపల్లి సావిత్రి, కార్యదర్శులు: ఏపూరి లావణ్య, రెండేడ్ల భారతమ్మ, సామ కవిత, మందడి పుష్ప, సామ సమ్మక్క, పుల్యాల రజిని.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సీనియర్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, నూతన మండల అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షులు సూది రెడ్డి జనార్దన్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, యానాల వెంకటరెడ్డి, బొబ్బ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీ సభ్యులకు సంఘం పెద్దలు, సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

చేతన ఫౌండేషన్ సేవలకు అరుదైన పురస్కారం

బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్15:

సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న చేతన ఫౌండేషన్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో అఖిల భారత ఎన్జీవోల సంక్షేమ సంఘం, కేబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ సామాజిక సేవకుల ఆత్మీయ సమ్మేళనంలో చేతన ఫౌండేషన్‌కు ప్రత్యేక అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులకు చంద్రకాని నవీన్ గౌరవ అతిథిగా గుర్తింపు లభించడంతో పాటు ప్రశంసా పురస్కారాన్ని అందజేశారు. చేతన ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు ఆహార పంపిణీ, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది. ఈ సందర్భంగా బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన చేతన ఫౌండేషన్ అధ్యక్షుడు వేణిగళ్ల రవికుమార్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను



గుర్తించి అవార్డుతో గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తమ సేవలను గుర్తించి గౌరవించిన కేబీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులకు, కొడవటికంటి బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో పేదలు, విద్యార్థులు, మహిళలు, దివ్యాంగుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వేణిగళ్ల రవికుమార్ పేర్కొన్నారు.

సిరిసిల్ల వార్త



మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ముదిరాజ్ సంఘం ఘన సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్,డైరెక్టర్ జెట్టి మల్లేశంలను ఆదివారం ఇల్లంతకుంట మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వారి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్లవేణి రమేష్ నేతృత్వంలో శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు.అనంతారం గ్రామ పీరీల మసీద్ కమిటీ ఆధ్వర్యంలో కూడా చైర్మన్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కంకటి ప్రభాకర్ ,పండుగ తిరుపతి, కూనబోయిన బాలరాజు,తూటి పరుశరాములు,ఎండ్రబుచ్చయ్య, ఎండ్ర చందన్, శ్రీనివాస్ ,కొమ్ముల నర్సింగం,జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నాయకులకు ఘన సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని తాళ్లపల్లె గ్రామములో మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఒరుపుల రాములు,ఉపాధ్యక్షుడు గంట రంజన్,జిల్లా నాయకుడు నూనె శ్రీనివాస్‌తో పాటు సంఘం కమిటీ సభ్యులను గ్రామ ఉపసర్పంచ్ గొర్ల కమలాకర్ ఆదివారం ఘనంగా సన్మానించారు.మండలంలోని యాదవులంతా ఐక్యంగా ఉంటూ సంఘటిత శక్తిని చాటాలని,కుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.యాదవుల అభ్యున్నతికి సంఘం నాయకులు ముందుండి పనిచేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు,గౌరవ అధ్యక్షుడు మల్యాల మల్లేశం,మల్యాల రాజశేఖర్,వార్డు సభ్యులు గొర్ల శ్రీకాంత్,నూనె కేత శ్రీనివాస్,కనకయ్య,నూనె బాలయ్య,ఎల్లయ్య,పొట్ల లింగం,కమలాకర్,హరీష్,నాగరాజు,మహేష్‌తో పాటు కుల పెద్దలు,పాల్గొన్నారు.

విశ్వహిత శతకం ఆవిష్కరణ



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సాహిత్యం సమాజానికి దిక్సూచిలా నిలుస్తుందని, కవులు తమ రచనలతో నైతిక విలువలను పెంపొందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పేర్కొన్నారు. జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా గ్రంథాలయంలో కవి వెంగళ లక్ష్మణ్ రచించిన 'విశ్వహిత శతకం' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న రచయితను, సమితి సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు జనపాల శంకరయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నలిమెల భాస్కర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఆకునూరి శంకరయ్య, జూకంటి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామానికి చెందిన నేరెల్ల కవిత-స్వామి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించి,గృహప్రవేశ వేడుకలో పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల ఆత్మగౌరవం,భద్రతకు భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎండకు,వానకు,చలికి ఇబ్బందులు పడుతూ గుడిసెల్లో జీవించే నిరుపేద కుటుంబాలకు పక్కా ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చి నట్లు చెప్పారు. ఇప్పటికే గోడలు, పునాదులు బలంగా ఉండి,ఆర్థిక పరిస్థితుల వల్ల రేకుల షైకప్పులతో నివసిస్తున్న పేద కుటుంబాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఖిరూఫ్ రీప్లేస్‌మెంట్ఖి పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.అర్హులైన కుటుంబాలు పాత షైకప్పు స్థానంలో పక్కా ఆర్‌సీసీ స్లాబ్ నిర్మించుకునేందుకు 2 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి 500 రూఫ్ రీప్లేస్‌మెంట్ ఇళ్ల మంజూరైనట్లు ఆయన



వెల్లడించారు. రాష్ట్రంలో ఏ పేద కుటుంబం కూడా గుడిసెల్లో ఉండకూడదన్నదే ముఖ్యమంత్రి ఆశయమని, రాజకీయాలకు,కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని,రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను కూడా అతి త్వరలోనే మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలముకుందం,మాజీ సర్పంచ్ అంజయ్య,సర్పంచులు అంకతి మల్లయ్య, పరశురామ్ గౌడ్,మల్లేష్,సింగం శ్రీనివాస్, నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామంలోనే కొనుగోలు కేంద్రంతో రైతులకు ఎంతో మేలు

కేంద్రాన్ని ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్,డైరెక్టర్లు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకే గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్యాక్స్ ప్రతినిధులు తెలిపారు.జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ దామోదర్ రావు, డైరెక్టర్లు మాట్లాడుతూ గ్రామంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు విక్రయాల్లో ఎంతో సౌలభ్యం ఏర్పడుతుందని వివరించారు.ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా రైతులు తమ పంటకు ప్రభుత్వ మద్దతు ధరను సులభంగా పొందవచ్చని,ఈ అవకాశాన్ని గ్రామ రైతులందరూ



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ దామోదర్ రావు,డైరెక్టర్లు నాగిరెడ్డి గంగారెడ్డి,రాజన్న,ప్యాక్స్ సీఈవో వేణు,రాజు,జాబితాపూర్ సర్పంచ్ పోనిశెట్టి మహేష్,ఉపసర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్,ధర్మారం సర్పంచ్ పరమల సుమలత మల్లేశం,కోరేపు రాజ్ కుమార్,రవీందర్,దన్వేశ్వరరావు,కోరేపు చంద్రశేఖర్,పతిపాక వినోద్,సూర్య ప్రకాష్, మెగిపల్లి రాజశేఖర్ విజయ్ సంఘం సిబ్బందితో పాటు గ్రామ రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా లక్ష్మీపూర్..

సామూహిక ప్రతిజ్ఞ చేసిన గ్రామస్తులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు యువత,గ్రామస్తులు నడుం బిగించారు.జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్‌లో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా ఆదివారం ప్లాస్టిక్ నిర్మూలనపై వినూత్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను కళ్లకు కట్టేలా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులు చేబూని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు.అనంతరం గ్రామ చౌరస్తాలో ఖిప్లాస్టిక్ భూతంఖి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానికులకు వస్త్ర సంచులను పంపిణీ చేశారు.ఇకపై గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మారుస్తామని గ్రామస్తులందరూ సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. మధ్యాహ్నం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే విజయం సాధించ వచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల కవిత స్వామిరెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొట్టాల తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడమల సత్తిరెడ్డి, ప్లాస్టిక్ నిర్మూలన ఉద్యమకర్త నాగిరెడ్డి మధుసూదనరెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కొప్పెర వెంకటరెడ్డి,విడిసి అధ్యక్షులు గంగయ్య, గోపాల్ రెడ్డి,వార్డు సభ్యులు కడమండ సంజీవ్, నలువాల ప్రతిభ,బండారి స్వామి,లక్కం పవన్, తీపిరెడ్డి సంతోష్ రెడ్డి,గుడారపు రాజేశ్, గజ్జి తిరుపతి,అధ్యాపకులు సునీత,నర్సయ్య పాల్గొన్నారు.



తెలంగాణ జాగృతి జిల్లా కమిటీ ఏర్పాటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ జాగృతి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పట్టూరి తిరుపతి సమక్షంలో జిల్లా కమిటీ కోరుట్ల వేములవాడ జగిత్యాల చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జీలు మరియు మెట్పల్లి కోరుట్ల మేడిపల్లి జగిత్యాల కొడిమ్యాల మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే బతుకమ్మ పండగను ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేసి 20 మంది పాటల కమిటీ 20 మంది కోలాటం కమిటీ వీటి ద్వారా మండల కేంద్రాలలో ఆడుతూ నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయి వరకు బతుకమ్మ పండగను జరుపుకొని గిన్నిస్ రికార్డు చేరుకునేలా కమిటీ నాయకులు అందరూ కూడా పనిచేయాలని జాగృతి స్వచ్ఛంద సంస్థ దీని ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి మూలన పడ్డటువంటి మన సంస్కృతులు ప్రజలకు తెలియజేయాల్సిన అవకాశం మనకు కవితక్క గారు ఇవ్వడం జరిగింది మనము ఈరోజు వేసుకున్న కమిటీలే గాక జిల్లా మొత్తం కమిటీలు పూర్తిస్థాయిలో వేసుకొని జగిత్యాల జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉంచడానికి మీరందరూ కూడా సహకరించవలసిందిగా కోరుకుంటూ ఈ అవకాశం నాకు కల్పించినటువంటి శ్రీమతి కల్వకుంట్ల కవితక్క కి మాధవక్క కి ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గం నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు



జగిత్యాల వార్త



ప్యాక్స్ ఆధ్వర్యంలో మోరపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ మోరపెల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల గ్రామంలోని రైతులందరికీ ధాన్యం విక్రయించడంలో ఎంతో సౌలభ్యం ఏర్పడుతుందని,దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో రైతులు తమ ధాన్యాన్ని సులభంగా అమ్ముకోవడానికి ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ ప్రారంభోత్సవ వేడుకలో ప్యాక్స్ చైర్మన్ దామోదర్ రావు,సర్పంచ్ కట్ట రాజేందర్,ఉప సర్పంచ్ గంగారాం,మాజీ ఎంపిటిసి బూమారెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్లు బొల్లే గంగారాం,గంగారెడ్డి,మల్లయ్యతో పాటు గ్రామ నాయకులు మల్లారెడ్డి, రాజిరెడ్డి, దయాకర్ రావు, వెంకటేష్,రమేష్,భాస్కర్ రావు,ప్యాక్స్ సీఈవో వేణు,సిబ్బంది గ్రామ రైతులు,ప్రజలు పాల్గొన్నారు.
పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ సాయం..

మంగేళలో చెక్కు అందజేజీవన్ రెడ్డి చొరవతో బాధితుడికి ఆర్థిక సాయం

ఉపసర్పంచ్ వీరేశం

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేళ గ్రామానికి చెందిన ఉత్తెం చిన్న మల్లయ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ. జీవన్ రెడ్డి సహకారంతో ఈ సాయం అందగా, బీర్పూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు మంగేళ గ్రామ ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం గారి చేతుల మీదుగా చెక్కును బాధితుడికి అందజేశారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం తెలిపారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి, ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేసిన టీ. జీవన్ రెడ్డి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం, వార్డు సభ్యులు బసనవేణి రాజవ్వ, పసే రాజేశ్వరి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గురునాథం మల్లేశం, రాస శంకర్, నారవేణి గంగరాజం, గురునాథం మహేందర్, దుంపేట వెంకటేష్, గుట్టం శ్రీనివాస్, చుంచు వరుణ్, మోతె లింగయ్య, పడిగెల ఆకాష్, పెనగొండ నాగరాజు, గుర్రం నాగరాజు, ముక్క రాజు, దాసరి వెంకటేష్, కందుకూరి రాజు, బసనవేణి రాజన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఒకవైపు వ్యవస్థలను విధ్వంసం చేస్తూ మరోవైపు నిరసనలా

ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ

.గతంలో దొంగ ఓట్లను నమోదు చేయించారు, ఇప్పుడు అనుకూలంగా లేని ఓట్లను తొలగిస్తున్నారు

.సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

కరీంనగర్, ప్రభాతవార్త :

ఒక వైపు అన్ని వ్యవస్థలను విధ్వంసం చేస్తూ ప్రజాసౌమ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ భారత్ సమ్మిట్ లో రాహుల్ గాంధీ పాల్గొనడంపై నిరసన వ్యక్తం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ముకరంపుర లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ అంశాలపై పరిశోధన, విధానపరమైన చర్చలు జరిపి ప్రపంచంలో జరుగుతున్న అనేక అంశాలపై దృష్టి సారించడానికి వేదికగా భారత్ సమ్మిట్ నిర్వహిస్తే కేవలం కొంతమంది ఫాసిస్టులకు మాత్రమే కొమ్ముకాస్తూ 12 సంవత్సరాల క్రితం సంపన్నుల జాబితాలో 600 వ స్థానంలో ఉన్న ఆదానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 ఏండ్లలో 2 వ స్థానానికి ఎదిగాడని,వ్యాపారానికి, రాజకీయానికి మధ్య ఉన్న గీత చెరిపేసిన ఘనత బీజేపీ సొంతం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రజల సమస్యలు



తెలుసుకొంటూ బీజేపీ దురాగతాలను ఎండగడుతూ ఒక నిర్మాణాత్మకమైన మార్పుకోసం కృషి చేస్తుంటే తట్టుకోలేక బీజేపీ పీటలు కదులుతున్నాయని నిరసనలు చేస్తున్నారా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.సమ్మిట్ లో పాల్గొన్న రాహుల్ గాంధీ వివిధ దేశాల ప్రతినిధుల ప్రసంగాలు శ్రద్ధగా విని అనంతరం సుదీర్ఘంగా ప్రసంగించి దిశా నిర్దేశం చేసి ఢిల్లీ వెళ్తే రాహుల్ గాంధీ మధ్యలోనే వెళ్లిపోయారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని నరేందర్ రెడ్డి విమర్శించారు.గతంలో వీరు గెలవడం కోసం దొంగ ఓట్లను నమోదు చేపించేవారని ఇప్పుడేమో ఎస్ఐఆర్ పేరుతో అనుకూలంగా లేని ఓట్లను తొలగిస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ విలేకరుల సమావేశంలో దండి రవీందర్,జీడి రమేష్,కుర్ర పోచయ్య,దన్నా సింగ్,మామిడి సత్యనారాయణ రెడ్డి,నాగుల సతీష్,సాయిరాం,భారీ,లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న పరారీలో ఉన్న రెండో నిందితుడు అరెస్ట్..

..బైక్ స్వాధీనం - నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు, ఇప్పటికే రౌడీషీట్ నమోదు.

.కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త :

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత అక్టోబర్ నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నగునూరు గ్రామ శివారులో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్న ఇద్దరు వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం అందింది.వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా, పోలీసులను చూసిన ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని వెంబడించగా శ్రీరామ్ అనే వ్యక్తి పోలీసులకు పట్టుబడగా, మరో వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు.పట్టుబడిన శ్రీరామ్‌ను విచారించగా, పరారైన వ్యక్తి పకీర్పేట గ్రామానికి చెందిన అడప వంశీ అని, ఇద్దరూ కలిసి ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి చుట్టుపక్కల గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో శ్రీరామ్ వద్ద ఉన్న సుమారు 1 కిలో 100 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో పరారీలో ఉన్న రెండో నిందితుడు అడప వంశీ కోసం పోలీసులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టి, అతని కదలికలపై నిరంతరం నిఘా ఉంచారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం పకీర్పేట గ్రామంలో అతను ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో కరీంనగర్ రూరల్ పోలీసులు సిబ్బందితో కలిసి వెళ్లి అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతను పారిపోయేందుకు



ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, చట్టపరమైన చర్యలు చేపట్టి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు...నిందితుడి నేర చరిత్ర:..అడప వంశీ గత కొన్ని సంవత్సరాలుగా ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి చుట్టుపక్కల గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇతనిపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ తదితర పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయి. గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ తన ప్రవర్తనలో మార్పు రాకుండా తిరిగి గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఇతని నేర కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే రౌడీషీట్ తెరవడం జరిగింది...పోలీసుల హెచ్చరిక:..గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. నేరాలకు పాల్పడుతూ పదేపదే పోలీసులకు పట్టుబడుతున్న వారిపై చట్టప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి పీడీ యాక్ట్ అమలుకు కూడా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

కరీంనగర్‌లో బిర్లా ఓపెన్ మైండ్స్ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ ఘన ముగింపు.

.ఐదు రాష్ట్రాల విద్యార్థుల భాగస్వామ్యం - ఓవరాల్ ఛాంపియన్‌గా

కరీంనగర్ బిర్లా ఓపెన్ మైండ్స్.

ప్రభాత వార్త....కరీంనగర్ రూరల్..

.కరీంనగర్, నవంబర్ 15: బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, కరీంనగర్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్-2026 ఆదివారం ఘనంగా ముగిసింది. ఐదు దక్షి ణాది రాష్ట్రాలకు చెందిన 13 బ్రాంచ్‌ల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన కరీంనగర్ బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది.నవంబర్ 13న ప్రారంభమైన ఈ క్రీడా వేడుకలో ఆర్చరీ, చెస్, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, స్కేటింగ్, ఫుట్‌బాల్, క్రికెట్, తైక్వాండో, స్విమ్మింగ్ తదితర 13 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు.ముగింపు వేడుకలో పాఠశాల డైరెక్టర్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు. అత్యధిక విజయాలు సాధించిన కరీంనగర్ బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు



ప్రదర్శించిన నృత్యాలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీల ద్వారా విద్యార్థుల మధ్య స్నేహభావం, ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడ్డాయి.కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అన్ని బ్రాంచ్‌ల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, క్రీడా కోచ్‌లు, రిఫరీలు, నిర్వాహకులు, వాలంటీర్లకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు వైద్య సేవలు, ప్రథమ చికిత్స అందించిన ..కె.ఐ.ఏ. ఆసుపత్రి.. సేవలను ప్రత్యేకంగా అభినందించింది.ఐదు రాష్ట్రాల విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్-2026 క్రీడా ప్రతిభ, స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నిలిచి విజయవంతంగా ముగిసింది.

కరీంనగర్



భారత్‌లో సైలెంట్ కిల్లర్‌గా మారుతున్న మధుమేహం

కరీంనగర్,మేయర్ కొలగాని.శ్రీనివాస్

.కరీంనగర్,ప్రభాతవార్త



:ప్రపంచ మానవాళికి, ముఖ్యంగాభారతీయులకు మధుమేహ రుగ్మత నిశ్శబ్ద హంతకిగా మారుతున్న వేళ ప్రజలు దీని పట్ల అప్రమత్తంగా ఉంటూ జీవనశైలి మార్పులను చేసుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. భారత్‌లో దాదాపు 100 మిలియన్ల మధుమేహ ప్రజలు ఉండడం ఒక హెచ్చరికగా తీసుకోవాలని మన కరీంనగర్ పట్టణంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి నిర్వహించిన డయాలబెటిస్ ర్యాలీ ప్రారంభంలో మాట్లాడుతూ ప్రజలు శారీరక వ్యాయామంతో పాటు ఆహార నియమాలను పాటించాలని కోరారు. జిల్లా గవర్నర్ మోరె భద్రేశం మాట్లాడుతూ జిల్లా 320జి పరిధిలోని వందకు పైగా లయన్స్ క్లబ్బులు నవంబరు మాసంలో మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.కార్యక్రమ సమన్వయకర్త లయన్ గుండోజు లక్ష్మ య్య నాయకత్వంలో తెలంగాణ కూడలిలో మేయర్ శ్రీనివాస్, లయన్ మోరె భద్రేశం జెండా ఊపి ప్రారంభించిన డయాబెటిస్ ర్యాలీలో పాల్గొన్న లయన్ సభ్యులు నినాదాలు చేస్తూ, ప్లెకార్డులను ధరించి నగర పౌరుల దృష్టిని ఆకర్షిస్తూ బస్ స్టాండ్ మీదుగా టవర్ సర్కిల్ వరకు చేరుకున్నారు. ఈ డయాబెటిస్ అవేర్నెస్ ర్యాలీలో పిడిజీ హెచ్ రాజిరెడ్డి, సీనియర్ లయన్స్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి,కరీంనగర్ లోని పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని లయన్స్ క్లబ్ ల సభ్యులు పి.ఎస్.టి లు, జడ్సీలు, ఆర్సిలు, పి ఆర్ సి లు పి జెడ్ సీలు పాల్గొని ప్రోగ్రాంను గ్రాండ్ సక్సెస్ గా నిర్వహించడంలో సహకరించి.టవర్ సర్కిల్ వద్ద గుమిగూడిన ప్రజలకు మధుమేహం పట్ల అవగాహన కల్పించారు.

ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి.నరేందర్ రెడ్డి.

కరీంనగర్, ప్రభాతవార్త :



హుస్నాబాద్‌లోని సుఫా కన్వెంట్ హైస్కూల్ లో సన్ రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అహ్మద్ హుస్సేన్ తో కలిసి సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుఫా కాన్వెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ అబూజర్ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా ఎంతో మందికి వైద్య సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అబూజర్ మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్న దాదాపు 500 మందికి పైగా పేషంట్లకు ఉచితంగా వైద్యం మరియు మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ప్రజలు ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి
మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)
జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త



అంజలి కిడ్నీ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు.జమ్మికుంట పట్టణ పరిధిలోని బాలికల పాఠశాలలో ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని బాలసముద్రం అంజలి కిడ్నీ కేర్ సెంటర్ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత కుమార్ (దిలీప్) ప్రారంభించిన అనంతరం ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ గీతాంజలి నరేష్ యూరాలజిస్ట్, యూరో గైనకాలజిస్ట్, కిడ్నీ సర్జన్, డాక్టర్ నరేష్ సముద్రాల ఫ్యామిలీ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ డాక్టర్ గీతాంజలి నరేష్ యూరాలజిస్ట్, యూరో గైనకాలజిస్ట్, కిడ్నీ సర్జన్, డాక్టర్ నరేష్ సముద్రాల ఫ్యామిలీ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ లచే ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత కలుషిత వాతావరణంలో మనం తింటున్న ఆహారం వల్ల ఎవరు అనారోగ్యానికి గురవుతున్నారో తెలియడం లేదనీ అందరూ విధిగా వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుల్లీ ప్రతాప్,చిన్నాల శ్రీకాంత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ప్రతిష్ఠ ...గ్రామ ఐక్యతకు ప్రతీక.

2లక్షల 16 ల విరాళం అందజేసిన కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి
.వీణవంక , ప్రభాత వార్త



:గ్రామ దేవతల ప్రతిష్ఠ గ్రామ ఐక్యతకు ప్రతీక అని నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు .వీణవంక మండలము రెడ్డిపల్లి గ్రామ మూలో గ్రామ దేవతల ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ఆదివారం గ్రామ దేవతల ను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి తెలంగాణ గ్రామీణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.గ్రామానికి బొడ్రాయి నాభిషలగా,గ్రామదేవతలకు ప్రతినిధిగా భావిస్తారని తెలిపారు.బొడ్రాయి ప్రతిష్ఠాపన కేవలం ఆధ్యాత్మిక కార్య క్రమమే కాదని,గ్రామ ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం,పరస్పర సహకారాన్ని అందించే గొప్ప సంప్రదాయమని కొని యా.పూర్వీకులనుండి వస్తున్న ఆచారాలను భావితరాలకు అందించే బాధ్య త ప్రతి ఒక్కరీ పై ఉందన్నారు.భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి,పోచమ్మ దేవతల అనుగ్రహముతో పాడి పంటలు పండి,గ్రామస్తు లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రణవ్ రెండు లక్షల 16 రూపాయల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి రాణి రాజు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,సీనియర్ నేతలుగంగాడి తిరుపతి రెడ్డి సాహెబ్ హుస్సేన్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ,సర్పంచ్ జడల శ్రీకాంత్,వివిధ గ్రామాల నేతలు,రెడ్డిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

మళ్లీ మార్కెట్ పీఠంపైకి చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న

కోర్టు తీర్పుతో కోల్పోయిన 2 నెలల 17 రోజుల పదవీకాలం పునరుద్ధరణ
జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవీకాలం ఈ నెల 10వ తేదీతో ముగియడంతో ఆమె కోర్టును ఆశ్రయించడంతో కోర్టు తీర్పుతో ఆమెకు మరోసారి బాధ్యతలు చేపట్టే అవకాశం లభించింది.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ రిజర్వేషన్‌కు సంబంధించిన అంశంపై గత రెండేళ్ల క్రితం బాధ్యతలు చేపట్టే సమయంలో ఒకరు కోర్టును ఆశ్రయించడంతో పదవీ బాధ్యతలు చేపట్టడంలో రెండు నెలల 17 రోజుల ఆలస్యం జరిగింది. ఈ నేపథ్యంలో తాను కోల్పోయిన కాలాన్ని తిరిగి కల్పించాలని ఆమె ఇటీవల న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు ఆ రెండు నెలల 17 రోజుల పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సోమవారం ఆమె మరోసారిమార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. రైతులకు మళ్లీ భరోసా..గతంలో మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చైర్‌పర్సన్ స్పందిస్తూ రైతుల పక్షాన నిలిచారు. ముఖ్యంగా పత్తి కొనుగోళ్లలో బిడ్డింగ్ ధరకు, మిల్లుల్లో దిగుమతి సమయంలో చెల్లించే ధరకు మధ్య వ్యత్యాసం రావడంపై మిల్లర్లను నిలదీసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా వ్యవహరించిన ఆమె తీరు అన్నదాతల్లో విశ్వాసాన్ని పెంచింది. దీంతో ఆమె తిరిగి బాధ్యతలు చేపట్టనున్నారన్న వార్త రైతుల్లో ఆనందాన్ని నింపుతోంది.

గన్నేరువరం అభివృద్ధి శూన్యం.. ఎమ్మెల్యే హామీలు ఏమయ్యాయి

?చెన్నమల్ల చైతన్య విమర్శలు



గన్నేరువరం, ప్రభాతవార్త,

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మూడేళ్ల గడిచినా నెరవేర్చలేదని తెలంగాణ రక్షణ సేన మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య విమర్శించారు. ఆదివారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గువ్వ అభిషేక్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గన్నేరువరం డబుల్ రోడ్డు, మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించలేదని ఆరోపించారు. ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవిత నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గువ్వా శ్రీనివాస్, మొగ్గ మల్లేశం, పుర్ర మహేష్, నగునూరి చంద్రబోస్, రామంచ అజయ్, జీల అభిలాష్ పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గన్నేరువరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గన్నేరువరం, ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, సర్పంచులు రంగనవేణి లచ్చినర్సు, మాదరి శ్రీనివాస్, కటకం తిరుపతి, నందికొండ అనంతం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మైసంపల్లి తిరుపతి, దేశరాజు అనిల్, నాయకులు కొమ్మర రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్,కూన చంద్రశేఖర్, రంగనవేణి సతీష్, బుర్ర మల్లేశంతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

మడిపల్లిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ పసుల(మ్యాకమల్ల) తిరుమల వెంకటేష్ ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా గ్రామంలోని 1వ వార్డు, 4వ వార్డులలో డ్రైనేజీ కాలువలు పనులను ప్రారంభించిన అనంతరం మడిపల్లి గ్రామ సర్పంచ్ పసుల (మ్యాకమల్ల) తిరుమల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలోనీ ఏ వార్డులో అయినా ఎలాంటి సమస్యలు ఉన్న వార్డు ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు పసరగొండ శ్రీనివాస్, బోనగానీ సురేష్ ఎండి హసీన, కారోబార్ లింగమూర్తి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠకు లక్షా 16 వేల విరాళం అందజేసిన యుఫ్ టివి అధినేత.



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము రెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన కు వీణవంక మండల కేంద్రానికి చెందిన యుఫ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన వంతుగా లక్షా 16 వేల రూపాయలను తమ ప్రతినిధులైన మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్,చందు, శ్రీధర్ లద్వారా బొడ్రాయి చైర్మన్ గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డితో పాటు ఉత్సవ కమిటీకి ఆదివారం రెడ్డిపల్లి గ్రామములో అందజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

..ఇల్లందకుంట ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో రామంచ రాజు భార్య రామంచ అరుణ ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబ సభ్యులను ఇల్లందకుంట మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ పరామర్శించి ఆదివారం రూ 10,000 ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్,మాజీ సర్పంచ్ రఫీఖాన్ ,మాజీ ఎంపీటీసీ రేణుకుంట్ల చిన్నరాయుడు, కోడం నవీన్, సోమిడి చెరాలు, జేకే,ముస్తఫా, పుట్ట రాజు, మంద శ్రీకాంత్, సంజీవ్, బాలు ప్రవీణ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల రక్షణకై ఆక్యుపై ఢిల్లీ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం సిఐటియు మండల సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 1,2,3 తేదీల్లో ఆక్యుపై ఢిల్లీ కార్యక్రమానికి సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపునిచ్చిందని ఈ కార్యక్రమంలో దేశంలోని లక్షలాదిమంది కార్మికులు పాల్గొనేందుకు సిద్ధమవు తున్నారని అన్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి మేలు చేయకపోగా కనీస వేతనాన్ని,కార్మిక చట్టాలను, హక్కులను హరించాలని 4లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని... సమ్మె చేసే హక్కును కాలరాసే విధంగా రాజ్యాంగబద్ధంగా నడుస్తున్న యూనియన్లను దెబ్బతీయడానికి లేబర్ కోడ్స్ తయారు చేసిందని కార్మిక వర్గం పై జరుగుతున్న ఈ దాడిని ఐక్యంగా ఎదుర్కోవడానికి ఆక్యుపై ఢిల్లీ కార్యక్రమం



జరుగుతుందని అన్నారు.అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 42 వేల రూపాయల కనీస వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాలని స్కీం వర్కర్లని పర్మినెంట్ చేయాలని,గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిపెళ్లి రవీందర్,అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు ఎం. రాజ నరసమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు రెడ్డిమల్ల నాగేష్,వి.భాస్కర్,లచ్చయ్య,స్వామి,అనంత రావు,ప్రశాంత్,శంకర్,చంద్రమోళి,సంధ్య,శారద తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా మానుపాటి బన్న

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. .స్థానిక ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం లో ఆదివారం 2026-28 కాలానికి జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ ఎన్నికల కు పర్యవేక్షణాధికారులుగా అసోసి యేషన్ రాష్ట్ర కోశాధికారి భూక్యా తుకారాం, ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ వ్యవహరించారు.ఈ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మానుపాటి బన్న,ప్రధాన కార్యదర్శిగా మార్గం రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా బుదారపు హనుమాన్ సాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే,రాష్ట్ర కౌన్సిలర్లుగా జె. గంగ నర్సయ్య,సిహెచ్. మురళి మోహన చారి,ఎస్. కిషన్ ఎన్నికైనట్లు పర్యవేక్షణాధికారులు ప్రకటించారు.అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు మానుపాటి బన్న మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని కోరారు.పాఠశాలల్లో నియమించిన స్కావెంజర్లకు వెంటనే జీతభత్యాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.చాలాకాలంగా నిలిచిపోయిన ప్రధానోపాధ్యాయుల పదోన్న తుల ప్రక్రియను చేపట్టి,అర్హులకు డిప్యూటీ డీఈవోలుగా,గ్రేడ్1 ప్రధానోపా ధ్యాయులుగా ప్రమోషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దీంతో పాటు 42 శాతం ఫిట్‌మెంట్‌తో నూతన పీఆర్‌సీని ప్రకటించాలని,పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు.పదవీ విరమణ పొందిన ఉపాధ్యా యులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను తక్షణమే చెల్లించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఈ నెల 19న ఇంటర్వ్యూలు

మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 12 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఈ నెల 19వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతాయని మల్యాల ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు, ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హులుగా గుర్తించిన వారికి నవంబర్ 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు, ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత, నివాస, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు నిర్దిష్ట సమయానికి ఇంటర్వ్యూ కేంద్రానికి చేరుకోవాలని, అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని స్పష్టం చేశారు. కాగా ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉ న్న12 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి చేపట్టిన ఈ ప్రక్రియతో అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగావకాశం కల్పించనున్నారు,



కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు సముచిత స్థానం

జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న

చొప్పదండి,ప్రభాతవార్త: మహిళలకు కాంగ్రెస్ పార్టీలోనే సముచితస్థానం ఉందని, పదవుల్లో కానీ, పార్టీ పదవుల్లో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పి స్తుంది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మూడవసారి ఎన్నికైన సందర్భంగా ఆదివారం చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పేరుమండ్ల మానస గంగయ్య కర్రసత్యప్ర సన్నారెడ్డిని ఘనంగా సన్మానించిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్. సైనిక్ స్కూల్...

రుక్మాపూర్‌లో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

చొప్పదండి,ప్రభాతవార్త: టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్. సైనిక్ స్కూల్, రుక్మాపూర్‌లో ఆదివారం గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల పుస్తకాలను పరిశీలిస్తూ, ఆసక్తిగా చదివి తమకు నచ్చిన పుస్తకాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, జ్ఞానాన్ని విస్తరించడం, పుస్తక పఠనాన్ని దైనందిన జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పుస్తక పఠనం విజ్ఞానానికి మార్గం గ్రంథాలయం జ్ఞాన సంపదకు నిలయం అనే సందేశంతో విద్యార్థులను పుస్తక పఠనం వైపు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చదవడం పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు విజ్ఞాన సముపార్జనకు దోహదపడింది.



లహరి పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 13 మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు వేషధారణల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి. రవి చందర్ గారు మాట్లాడుతూ నెహ్రూ 1889 సంవత్సరం నవంబర్ 14వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో జన్మించారు .ఆయన తండ్రి మోతిలాల్ నెహ్రూ తల్లి స్వరూప రాణి జవహర్లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధానమంత్రి మరియు స్వతంత్ర సమరయోధుడు నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకే ఆరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఈ నిత్యశ్రీ, వేదశ్రీ గోపికలుగా తేజశ్రీ రిషిక రాణి రుద్రమదేవిగా, వి. రాజేశ్వరి,రి. రాజేశ్వరి భరతమాతగా, ఆఫీస్ పాషా భగత్ సింగ్ గా, రాజేందర్, వికిందర్ ఆదిమానవులుగా, వెంకటేష్ గొర్ల కావరిగా, శివ యూరిట్విక్ సార్లుగా రింషా సోది అమ్మగా, ముస్కాన్ డాక్టర్ గా, రశ్మిత, సహన్యా టీచర్లుగా, అమిత్ పా అయ్యో పాష అంబేద్కర్ గా, శ్రీకర్ పోలీసుగా డి .రిత్విక్ రైతుగా రియాన్సిక డాక్టర్ గా, మను శ్రీ భరతమాతగా, మను శ్రీ ట్రెడిషనల్ గర్ల్ గా ,సహేరా దూలంగా హదియా మేఘన టీచర్లుగా, యష్ణవర్ధన గుజరాతి అమ్మాయిగా జోహాన్ జవహర్లాల్ నెహ్రూ గా సాన్విష్ డాక్టర్ గా అబూతలహా ఆర్మీగా కే రియాన్స్ యాదవ్, హిమవేదాన్షి పాల్గొన్నారు

పెద్దపల్లి వార్త





దుర్గామాత నూతన కమిటీ ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం దుర్గామాత నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షు నిగా బండి స్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శిగా లోక రవి,ఉపాధ్యక్షునిగా మామిడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా, సంయుక్తకార్యదర్శిగా అమరగాని పురుషోత్తం,కోశాధికారిగా దీకొండ సాయి, సలహాదారుగా పొట్టాల మల్లేశం,ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. కార్యవర్గ సభ్యులుగా మల్లెత్తుల కనుకయ్య,బండి రాజ య్య, మల్లెత్తుల నర్సయ్య. ను ఎన్నుకున్నారు.అనంతరం దుర్గామాత కమిటీ సభ్యులు బండి స్వామి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దుర్గమాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం జూలపల్లి మండల కమిటీ

జూలపల్లి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగవెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి తప్పట్ల మోహన్ నియోజకవర్గ ఇన్చార్జ్ తీగల అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం జూలపల్లి మండల కేంద్రంలో జూలపల్లి మండలానికి సంబంధించిన వార్డు సభ్యులచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో సమావేశం నిర్వహించి,వార్డు సభ్యుల యొక్క కోరిక మేరకు ఏకగ్రీవంగా వడకాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల ఓదెలు ని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా మేర శ్రీనివాస్, పబ్బాల శంకర య్య, ఉపాధ్యక్షులుగా నల్లల లావణ్య,ఆవుల రాజు,సంగెం లత వేణు గోపాల్, గాండ్ల స్వప్న, అధికార ప్రతినిధిగా ఎదుళ్ల కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేశవేణి శ్రీనివాస్,18 మందితో కూడిన పూర్తిస్థా యి కమిటీని వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ వార్డు మెంబర్ యొక్క హక్కుల పరిరక్షణకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలియజే యడం జరిగింది.

కుమార్తెను కోల్పోయిన తల్లిదండ్రులకు ఓదార్పు

గోదావరిఖని,ప్రభాత వార్త: కన్నకూతురు దూరమై.. ఆమె జ్ఞాపకాలతో కన్నీరుమున్నీరవుతున్న ఆకెనపల్లి గ్రామానికి చెందిన ఇతనవేణి సంధ్య-రామ్మూర్తి దంపతులను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదివారం పరామర్శించారు. వారి పెద్ద కుమార్తె మన్విత (ప్రిన్సి) జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ మంతెన మహేందర్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్, కానిగంటి బాలరాజు, గేల్లు కుమార్, ఐలవేణి బీమయ్య తదితరులు ఉన్నారు.



వరి వద్దు.. ఆరుతడి పంటలే ముద్దు..

- రైతులకు వ్యవసాయ శాఖ సూచన

కమలాపూర్ ప్రభాతవార్త:

ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేక నీటి ఎద్దడి పరిస్థితులు నెలకొన్నాయని, ఈ యాసంగి సీజన్లో రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం మేలని మండల వ్యవసాయ అధికారి వేణు సూచించారు.ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు తమ పంట వివరాలు, విత్తన రకం, తమకు అవసరమైన డ్రిప్, స్ప్రింక్లర్ల వివరాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేయాలని కోరారు.ఒక శివారులో 25 ఎకరాల భూమి ఉన్న రైతులు ఒక సంఘంగా ఏర్పడితే వారికి ప్రభుత్వం ద్వారా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీని ద్వారా కోతులు, అడవి పందుల బెడద నుంచి పంటలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.కాబట్టి రైతులు రబీలో వేసే పంటల వివరాలను తప్పనిసరిగా తమ క్లస్టర్ ఏఈఓ వద్ద నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనంతుల కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన టిపియుఎస్

నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపియుఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం 1100 గంటలకు రాష్ట్ర కార్యాలయం, అల్కాపురి, హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నట్టు తెలియజేశారు 1. జిల్లా కమిటీల పునర్వ్యవస్థీకరణ:2. అన్ని జిల్లాల కమిటీలను పునర్వ్యవస్థీకరించి, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.2. నూతన సంవత్సరం 2027 క్యాలెండర్:నూతన సంవత్సరం 2027 క్యాలెండర్ ను ముద్రించి, అన్ని జిల్లాలకు పంపిణీ చేయాలని నిర్ణయించారు.3. సంతాప తీర్మానం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కీ.శే. అనంతుల లక్ష్మీ నారాయణ అకాల మరణానికి సమావేశం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.4. ఆర్థిక సహాయం:కీ.శే. అనంతుల లక్ష్మీ నారాయణ కుటుంబానికి సంఘం తరపున రూ. 1,00,000/ (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని చెక్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.5. నూతన కార్యవర్గ సభ్యుల నియామకం:రాష్ట్ర కమిటీలో ఏర్పడిన రెండు ఖాళీలకు చెన్న ప్రణీత్ కుమార్ , వేసాల శ్రీదేవి లను ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ గారి మరణం సంఘానికి తీరని లోటని, చాలా బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు జరగకుండా, ప్రతి ఉద్యోగి తమ సమస్యలను ఉన్నతాధికారులకు గానీ, అసోసియేషన్ రాష్ట్ర కమిటీకి గానీ తెలియజేస్తే తప్పక పరిష్కార మార్గం చూపుతామని, సంఘం ఎల్లప్పుడూ ప్రతి సభ్యునికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎనగండ్ల రాహుల్ కుమార్, రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి శిరందాసు యాదగిరేందర్, కోశాధికారి రాపోలు సోమేశ్వర్, ఉపాధ్యక్షులు పిట్ట ఉమాదేవి, గంజి రాంమోహన్, డా. వెన్నెలదాసు శ్రీనివాస్, ఆడెపు మల్లిఖార్జున్, జాయింట్ సెక్రటరీ కడవేరు లక్ష్మీపతి, ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు దేవులపల్లి రాజేశ్వర్, చిలుక శ్రీనివాస్, నోముల చంద్రశేఖర్, ఉషకోయల రాజేందర్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కెంచె సుభాష్ చంద్రబోస్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రపు రాజమోళి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు బూర ఉమాశంకర్,భద్రాద్రి కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి దూలం నటరాజ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వరప్రసాద్, తిరుమల విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి ఇప్పకాయల విష్ణుమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ గణేష్, బోగ గణేష్, చెన్న ప్రణీత్ కుమార్, వేసాల శ్రీదేవి, నల్గొండ జిల్లా జాయింట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన బియ్యం ధరలను తక్షణమే అదుపు చేయాలి

- రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

- 17న హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ధర్నాలు

నవంబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో:

రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోయిన బియ్యం, నిత్యావసర సరుకుల ధరలను ప్రభుత్వం తక్షణమే అదుపు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన హనుమకొండ జిల్లా, సిపిఐ శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి నెడినూరి రాజమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల వల్ల పేద ప్రజల బతుకు భారంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బియ్యం ధరల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలని కోరారు. బియ్యం తదితర నిత్యవసర వస్తువులను అక్రమంగా నిలువ చేసిన వ్యాపారస్తులపై పిడి ఆక్ట్ పెట్టి అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.



బియ్యం ధరలు నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హనుమకొండ జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టనున్నట్లు సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కరే భిక్షపతి తెలిపారు.ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థ, రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంట నూనె, చక్కెర తదితర అన్ని రకాల నిత్యావసర సరుకులను సబ్సిడీపై సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనివక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కరే భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆధరి శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శి మధేల యెల్లేష్ వివిధ మండలాల మరియు పట్టణ శాఖ కార్యదర్శులు,అశోక్ స్టాలిన్,మాలోతు శంకర్,బత్తిని సదానందం,దుప్పటి సాంబయ్య,కొట్టిపాక రవి,జక్కు రాజు గౌడ్,వేల్పుల సారంగపాణి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పింఛనుకు పైన 16 రూపాయలు..! పోస్ట్‌మన్ ఇష్టారాజ్యం..

నడికూడ, నవంబర్ 15 (ప్రభాతవార్త):

మండలంలోని కంటాత్మకూర్ గ్రామంలో పోస్ట్‌మన్ రాజు తీరుపై గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. గ్రామ పంచాయతీలో ఇవ్వాల్సిన పింఛన్లను తనకిష్టం వచ్చిన చోట ఇస్తూ వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

- ఒక్కో పింఛనుకు పైన 16 రూపాయలు!

పింఛను పంపిణీ సమయంలో ఒక్కో లబ్ధిదారుడి వద్ద నుంచి పైన 16 రూపాయలు వసూలు చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వని వారికి పింఛను ఆలస్యంగా ఇస్తూ, అటూ ఇటూ తిప్పుతున్నాడని వాపోతున్నారు. "పింఛను మాది... పైన 16 ఆయనకేనా?" అని వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. సమయానికి పింఛను అందక, పైగా అదనపు డబ్బులు ఇవ్వాల్సి రావడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

- ఉత్తరాలు కూడా సమయానికి..

గ్రామ ప్రజలకు వచ్చే ఉత్తరాలను కూడా సకాలంలో అందించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఉత్తరాల కోసం పోస్టాఫీసు చుట్టూ, పోస్ట్‌మన్ చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- పొదుపు పైసలు కూడా సొంత వాడకమా?

గ్రామస్తుల పొదుపు సొమ్మును కూడా తన సొంత అవసరాలకు వాడుకుంటూ, అడిగిన వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమయపాలన పాటించకపోవడం, పంచాయతీలో కాకుండా ఇష్టం వచ్చిన చోట పింఛన్లు ఇవ్వడం, అదనపు వసూళ్లపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, పంచాయతీలోనే పూర్తి పింఛను అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

మైనర్ల చేతుల్లో వాహనాలు...!

- అర్హత లేకున్నా.. వాహనాల డ్రైవింగ్

- ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ ప్రయాణాలతో ప్రమాదాలు

(పరకాల ప్రభాతవార్త):

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలతో రోడ్లపైకి రావడం, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ లో ప్రయాణించడం వంటి చర్యలు ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. రహదారి భద్రతపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నిబంధనల ఉల్లంఘనలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

- మైనర్ల చేతుల్లో వాహనాలు.. బాధ్యత ఎవరిది?

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు తల్లిదండ్రులు వాటిని పట్టించుకోవడం లేదు. వయసు రాకముందే పిల్లలకు ద్విచక్ర వాహనాలు అప్పగించడం వల్ల వారు రోడ్లపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. డ్రైవింగ్ పై సరైన అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలపై పరిజ్ఞానం కొరవడటం, వేగంగా వెళ్లాలనే ఆతృత కారణంగా ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. మైనర్లు వాహనాలు నడుపుతున్నా వారిని నియంత్రించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సంబంధిత అధికారులపైనా ఉంది. మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, తల్లిదండ్రులకు కూడా బాధ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

- ర్యాష్ డ్రైవింగ్ కు అడ్డుకట్ట ఏది?

కొంతమంది వాహనదారులు రహదారులపై అతివేగంగా, నిరక్ష్యంగా వాహనాలు నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. వాహనాలను ఇష్టానుసారంగా నడపడం, ఆకస్మాత్తుగా మలుపులు తిప్పడం, ఇతర వాహనాలను ప్రమాదకరంగా ఓవర్ టేక్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే రహదారులపై ఇలాంటి డ్రైవింగ్ వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు, పాదచారులు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ర్యాష్ డ్రైవింగ్ పై నిరంతర నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంది.



- రాంగ్ రూట్ లోప్రయాణం.. ఇతరులకు ప్రమాదం

ట్రాఫిక్ రద్దీ నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో కొందరు వాహనదారులు రాంగ్ రూట్ లో ప్రయాణిస్తున్నారు. కొద్ది దూరం అదా చేసుకోవాలనే ఆలోచనతో ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా, ప్రమాదాలకు కారణమవుతున్నారు. రాంగ్ రూట్ లో వచ్చే వాహనాలను తప్పించేందుకు ఇతర వాహనదారులు ఒక్కసారిగా బ్రేకులు వేయాల్సి వస్తోంది. దీంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదం కూడా ఉంది. రాంగ్ రూట్ ప్రయాణం వ్యక్తిగత నిరక్ష్యమే కాకుండా, రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రతకు ముప్పుగా మారుతోంది. ఇలాంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి.

- చట్టాలు కాగితాలకే పరిమితమా?

రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘించే వారిపై నిరంతర చర్యలు తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. జరిమానాలు విధించడంతో పాటు, ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారికి నిబంధనలపై అవగాహన కల్పించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, రాంగ్ రూట్ లో ప్రయాణించకుండా, పాదచారులకు ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలను నివారించడం ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. వాహనదారులు, తల్లిదండ్రులు, ప్రజలు కూడా తమ వంతు బాధ్యతను గుర్తించాలి. నిబంధనలు ఉల్లంఘించినప్పుడు మాత్రమే కాకుండా, నిరంతరం పర్యవేక్షణ కొనసాగినప్పుడే రహదారులపై నిరక్ష్యాన్నికి అడ్డుకట్ట పడుతుంది. అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా పెంచి, ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచితేనే రహదారులు సురక్షితంగా మారతాయి.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బిర్సా ముండా జయంతి

ప్రభాత వార్త కోనరావుపేట

గిరిజనుల ఆరాధ్య దైవం, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను కోనరావుపేట గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీవీఎంసీ సభ్యులు బానోత్ నరేష్ నాయక్ పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, గిరిజన ఆత్మగౌరవానికి, హక్కుల సాధనకు, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. బ్రిటిష్ పాలకుల అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు.నేటి విద్యార్థులు బిర్సా ముండా జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.గిరిజనుల



హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బిర్సా ముండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.అనంతరం విద్యార్థులకు బిర్సా ముండా జీవిత చరిత్ర, గిరిజనుల చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో ఆదివాసీల పాత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు గీత భవానీ, రవి, తిరుపతి, రాజు, మదన్ లాల్, శ్యామల, ఊర్మిళ, మంజుల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి లు ఆర్థికంగా ఎదగడంతోపాటు పది మందికి సాయం చేసే గుణం ఉంది

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో రెడ్డి సంఘ భవనానికి తన వంతు సహకారం ఉంటుందని అన్నారురాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో బోయిన్ పల్లి మండల రెడ్డి సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. అంతకుముందు మండల రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయం నుండి ప్రమాణ స్వీకార వేదికకు రెడ్డి కులస్తులు మహిళాలు భారీ ర్యాలీ గా తరలి రాగా మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చల్ల శ్రీనివాసరెడ్డి తో పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్డిలు కష్టపడి డబ్బులు సంపాదించడంతోపాటు పదిమందికి సాయం చేసే గుణం ఉంటుందని అన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో తో పాటు రాజకీయ రంగంలో కూడా ముందువరుసలో ఉంటున్నారని అన్నారు. తనకు కూడా చిన్న పని నుండి రెడ్డి స్నేహితులు ఎంతోమంది ఉన్నారని చాలామంది రెడ్డి కులస్తులు తనకు ఎంతో సహకరించారని తెలిపారు. బోయిన్ పల్లి మండల సంఘ భవనం స్థలం కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో చాలామంది రెడ్డిలకు నామినేటెడ్ పోస్టులు కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని అన్నారు.దేశం లో ఎక్కడ లేని విధంగా రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసిందని గత ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. వరి వేస్తే ఉరి



అని బి.ఆర్.ఎస్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తుందన్నారు ఈ కార్యక్రమం లో మైత్రీ గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ముచ్చిడి మోహన్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాజీ ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, కోరెం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి, సర్పంచులు చింతలపల్లి కవిత వెంకట్రెడ్డి నిమ్మ భాగ్యలక్ష్మి మ్మ శ్రీనివాసరెడ్డి. ఉపసర్పంచులు. ఎర్రగడ్డ స్వామి రెడ్డి కందుల గంగారెడ్డి.జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు డబ్బు తిరుపతి రెడ్డి.రాష్ట్ర నాయకులు సంధి తిరుపతి రెడ్డి, ఏ ఏం సి మాజీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మండల రెడ్డి సంఘం ఉపాధ్యక్షులుగుడి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చ శ్రీనివాస్ రెడ్డి, మానేరు లక్ష్మారెడ్డి, ముచ్చ శేఖర్ రెడ్డికార్యదర్శిమిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు పాశం నారాయణరెడ్డి, కంకణాల పురుషోత్తం రెడ్డి, ధ్యావ నరేందర్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డికోశాధికారి డబ్బు వెంకట్ రెడ్డి లతో పాటు మండల రెడ్డి కులస్తులు ఉన్నారు.

తెలంగాణ గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులుగా ఎగోలపు గంగాధర్ గౌడ్ నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామానికి చెందిన ఎగోలపు గంగాధర్ గౌడ్ ను తెలంగాణ గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులుగా నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అబ్బసాని సందీప్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన గౌడ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ విందు వేడుకకు హాజరైన చల్మెడ



రుద్రంగి ప్రభాత వార్త

:రుద్రంగి మండల సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం సోదరుడు ఆకుల భూమా రెడ్డి కుమారుడి రిసెప్షన్ వేడుక స్థానిక శుభం గార్డెన్లో జరుగగా ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్ వార్డు సభ్యులు ఉప్పులూటి గణేష్, చెప్యాల రవళి గణేష్ సీనియర్ నాయకులు కంటె రెడ్డి, ప్రశాంత్, నారాయణ, రవి, అంబాటి రాములు తదితరులు ఉన్నారు

ప్రమాదకరంగా మూల మలుపులు

పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో ప్రమాదకరంగా మూల మలుపులు నిత్యం ప్రయాణికులను భయపెడుతున్నాయి. ప్రమాదకరంగా మారిన మూల మలుపుల వద్ద కనీస స్పందన లేకుండా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు , ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యల ను ప్రభుత్వం పరిష్కరించాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో బీసీ జర్నలిస్టుల జే ఏ సి జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులకు రైల్వే పాసులు, ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తెలిపారు.ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



నేడు చందుర్తికి ప్రభుత్వ విప్ రా ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రానికి సోమవారం ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వస్తున్నట్లు చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ ఆదివారం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు చందుర్తి పెరిక కమ్యూనిటీ కళ్యాణ మండపంలో నూతనంగా మంజూరైన 543 మందికి ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్. వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతులమీదుగా నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పెన్షన్ దారులు కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను తీసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ కోరారు.

న్యాయమూర్తులకు సన్మానం



చందుర్తి: ప్రభాతవార్త

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో న్యాయమూర్తులుగా ఎంపికైన ఇద్దరికీ జిల్లా పద్మశాలి భవన్ లో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష ఫలితాల్లో న్యాయమూర్తులుగా ఎంపికైన చిప్ప సౌమ్య. వేముల హరికలను తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షులు చిందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా చిందం శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి కుటుంబంలో జన్మించి జడ్జిలుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడెల్లి లక్ష్మి నర్సయ్య, ఆర్గనైజేషనల్ సెక్రటరీ కూరపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దశ దిన కర్మ కు హాజరైన ఎమ్మెల్సీ

కంటెస్టెంట్ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రం లో ఇటీవల సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ తండ్రి భూమయ్య మరణించగా వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థి ప్రతిభ

చందుర్తి :ప్రభాతవార్త



చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన లింగంపల్లి సామ్రాట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ 14 సంవత్సరాల విభాగంలో లింగంపల్లి సామ్రాట్ గోల్డ్ మెడల్ సాధించి అండర్ 14 ఇయర్స్ విభాగంలో జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ కు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభా కనబరిచిన సామ్రాట్ ను అభినందించారు.

ఈ ఎస్ ఐ హాస్పిటల్లో మందుల కొరతను వెంటనే తీర్చాలి

కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాన్ని అందించాలి

ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న

రామగిరి ప్రభాతవార్త



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ ఉన్నప్పటికిని దానిలో సరైన మందులు లేక కాంట్రాక్ట్ కార్మికులకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఈఎస్ఐ హాస్పిటల్ లో మందుల కొరతను వెంటనే తీర్చి కాంట్రాక్ట్ కార్మికులకు మెరిగైన వైద్య సదుపాయం అందించాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన రామగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, అల్ట్రాటెక్ లాంటి సంస్థలు ఇక్కడ ఉన్నప్పటికీ వీటిలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం వారికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉన్న ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో ఎలాంటి మందులు కూడా అందుబాటులో లేకపోవడం హాస్పిటల్ పనితీరుకు అద్దం పడుతున్నదనీ ఆయన అన్నారు.ప్రతినెలా కార్మికుల నుండి రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు ఇన్సూరెన్స్ నిధికి జమ అవుతున్నప్పికీ దానికి తగ్గ స్థాయిలో వైద్యం ఇక్కడి కార్మికులకు అందడం లేదని బీపీ షుగర్ జ్వరం, నొప్పులకు సంబంధించిన కనీస మందులు కూడా అందుబాటులో లేకపోవడం మూలంగా ఇక్కడ డిస్పెన్సరీ నుంచి హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు పంపడం అక్కడ కూడా సరైన మందులు లేకపోవడం మూలంగా కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో వంద పడకల ఆసుపత్రి కోసం ఇక్కడి ప్రజాప్రతినిధులు కార్మిక సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అంతకంటే ముందుగా ప్రస్తుతం ఉన్న డిస్పెన్సరీలో అన్ని రకాల మందులను అందుబాటులోకి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయనపేర్కొన్నారు.వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని హాస్పిటల్ పనితీరును మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఎస్ఐ హాస్పిటల్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వాటర్ ట్యాంక్ లోకి నీటిని ఎక్కించడానికి...రూ. 25 లక్షల తో టెండర్లు పూర్తి

త్వరలో ప్రారంభం కానున్నపనులు సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాత లధ్నాపూర్ ఆర్!!ఆర్ సైట్ (లక్ష్మీ నగర్) ప్లాట్లలో వాటర్ ట్యాంక్ లోకి నీటిని ఎక్కించడానికి టెండర్లు పూర్తయ్యాయి. గత పది సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో ఐదు లక్షల గ్యాలన్ ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించారు. ఇది వృధాగా ఉంటుంది. ఈ క్రమంలో డిసెంబర్ 19వ తేదీన జరిగిన సింగరేణి పబ్లిక్ హియరింగ్ లో ఈ వాటర్ ట్యాంక్ వృధాగా ఉందని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు జిల్లా కలెక్టర్ కోయ.శ్రీహర్ష దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన డీ.ఎం.ఎఫ్.టీ నిధుల నుండి రూ.25 లక్షలు మంజూరు చేసారు. దీంతో ఈ వాటర్ ట్యాంక్ లోకి ఎల్లంపల్లి నుండి వచ్చే గోదావరి నీటిని ఎక్కించాలని ఆర్.డబ్ల్యూ. ఎస్ శాఖ ఆధ్వర్యంలో టెండర్లు పూర్తయ్యాయి. సెంటినరీ కాలనీ నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా రాణీ రుద్రమదేవి ప్రాంగణం నుండి ఈ వాటర్ ట్యాంక్ వరకు పైప్ లైన్ వేయనున్నారు. సుమారు 800 మీటర్ల పైప్ లైన్ వేసి ఈ వాటర్ ట్యాంక్ లోకి నీటిని ఎక్కించనున్నారు. దీనికిగాను టెండర్లు పూర్తి అయ్యాయి. ఈ వాటర్ ట్యాంక్ లోకి నీటిని ఎక్కించడానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు స్థానిక సర్పంచ్ ప్రతిమ పీవీరావు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో కాంట్రాక్టర్ పనులు ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.

ఉత్కంఠ పోరులో పోలీసులదే పైచేయి

!ప్రెస్ జట్టుపై పోలీస్ టీం ఘన విజయం

12 ఓవర్లలో 104 పరుగులు చేసిన ప్రెస్ జట్టు

11 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన పోలీస్ టీం

బ్యాటింగ్‌లో మెరిసిన సీఐ అనిల్ కుమార్

తిమ్మాపూర్, ప్రభాత వార్త, నవంబర్ 15:



స్నేహపూర్వక వాతావరణంలో సాగిన క్రికెట్ పోరులో పోలీస్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. మండలంలోని వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం తిమ్మాపూర్ సర్కిల్ పోలీస్ జట్టు, ప్రెస్ క్లబ్ జట్ల మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది.మొదట టాస్ గెలిచిన ప్రెస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 12 ఓవర్లలో 104 పరుగులు సాధించింది. అనంతరం బరిలోకి దిగిన సీఐ బి. అనిల్ కుమార్ నేతృత్వంలోని పోలీస్ జట్టు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి కేవలం 11 ఓవర్లలోనే 105 పరుగులు సాధించి విజయాన్ని సొంతం చేసుకుంది.పోలీస్ జట్టు విజయంలో సీఐ అనిల్ కుమార్ తనదైన బ్యాటింగ్‌తో కీలక పాత్ర పోషించగా, కానిస్టేబుల్ రాజేష్ బ్యాటింగ్‌లో, సంతోష్ బౌలింగ్‌లో ప్రతిభ కనబరిచారు. విజయం సాధించిన పోలీస్ జట్టును సీఐ అనిల్ కుమార్ అభినందించడంతో పాటు ప్రెస్ జట్టులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సైతం ప్రశంసించారు.ఈ సందర్భంగా సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, సమిష్టి కృషి, క్రమశిక్షణతోనే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు ఇలాంటి క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనడం స్నేహభావాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ మ్యాచ్‌లో ఎస్సైలు నరేందర్ రెడ్డి, అరుణ్, జగదీష్, వాగేశ్వరీ కళాశాల డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు, జర్నలిస్టులు రాజకుమార్, విజయ్, స్వామీ, అనిల్, రహీం, సతీష్, రాజిరెడ్డి,లక్ష్మా రెడ్డి, రవన్న, వెంకన్న, విజయ్, విష్ణు, మైత్రి అంజన్న,బొట్టు శ్రీనివాస్ ,శ్రీనివాస్,కోరేపు అనిల్ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యమే మహాభాగ్యం.. వాకర్స్ సంక్షేమమే ధ్యేయం

వాకింగ్ ట్రాక్, జిమ్, లైటింగ్, పారిశుద్ధ్య సదుపాయాల కల్పనకు కార్పొరేటర్ హామీ.

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



వాకర్స్ ఆరోగ్య పరిరక్షణ, సంఘ అభివృద్ధి లక్ష్యంగా మార్క్‌ఫెడ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆదివారం రాంనగర్‌లో అధ్యక్షుడు వీర బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సంఘ గౌరవ అధ్యక్షుడు, 46వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొత్త సభ్యత్వాల కల్పన, సంఘానికి ఆర్థిక వనరుల సమీకరణ, 2027 క్యాలెండర్ ముద్రణ, వాకర్స్ కోసం ఉచిత వైద్య శిబిరాలు, యోగా శిబిరాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. వాకర్స్ సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్, జిమ్, ట్యూబ్‌లైట్లు, పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.అలాగే ఆలయానికి ప్రతి నెలా సభ్యుల సహకారంతో విరాళం అందించాలని, సంఘ ఆర్థిక లావాదేవీల కోసం అధ్యక్షుడు, కోశాధికారి పేర్లపై బ్యాంకు ఖాతా ప్రారంభించాలని నిర్ణయించారు.ప్రతి రెండు నెలలకు ఒకసారి ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఆరు నెలలకు ఒకసారి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించాలని తీర్మానించారు.సంఘం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ బైలాస్‌కు అనుగుణంగా సమష్టి నిర్ణయాలు తీసుకోవాలని, సభ్యుల ఐక్యతను పెంపొందించేందుకు వ్యక్తిగత సహకారంతో విహారయాత్రలు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజన్న, రవీందర్, కోశాధికారి తిరుపతి, సంయుక్త కార్యదర్శి భీమేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శంకర్, చెన్నయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులు ఒంటెల సురేందర్, చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లను సద్వినియోగం చేసుకోండి

మేనేజర్ ఎల్. గాంధీ నాయక్, సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

రామగిరి ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీ)లో అందుబాటులో ఉన్న డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ ఎల్. గాంధీ నాయక్, సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై కళాకారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై లభిస్తున్న వడ్డీ రేట్లపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. బ్యాంకు ద్వారా గరిష్ఠంగా 8 శాతం వడ్డీ అందిస్తున్నట్లు గాంధీ నాయక్ తెలిపారు. అదే విధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకులో లాకర్ సౌకర్యంతో పాటు బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ.9,000 వరకు రుణం, గృహ నిర్మాణ రుణాలు, గృహ కొనుగోలు రుణాలు, విద్యా రుణాలు, వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర రుణాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఖాతాదారులు ఫోన్‌పే, గూగుల్‌పేతో పాటు కేడీసీసీ బ్యాంక్ ఆప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు పని వేళల్లో 9121014904 నంబర్‌కు ఫోన్ చేస్తే బ్యాంకింగ్ సేవలు, రుణాలు, డిపాజిట్లకు సంబంధించిన పూర్తి వివరాలను అందిస్తామని తెలిపారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో ని వకీల్ పల్లి ప్లాట్స్ లో ఆదివారం రెమ్మ సత్యనారాయణ మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే కొండ్ర అంజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట శంకేసి రవీందర్, గాజుల ప్రసాద్, రోడ్డ శ్రీనివాస్, కాపర బోయిన భాస్కర్,చేలుకల జవహర్, బండి మహేందర్, గట్టయ్య,తదితరులు ఉన్నారు.

పర్కజాల తండాలో జల సంరక్షణ పనులు

-ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

-నీటి సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

-సర్పంచ్ బానోత్ కొండయ్య

మరిపెడ,నవంబర్15,ప్రభాతవార్త:

మరిపెడ మండలం నేతావత్ పర్కజాల తండా గ్రామపంచాయతీలో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ బానోత్ కొండయ్య తెలిపారు. గ్రామంలో 42 ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించగా, మూడు బోర్‌వెల్ రీఛార్జ్ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అలాగే రెండు నీటి తొట్టెల్లో ఒకటి పూర్తికాగా, మరొకటి నిర్మాణ దశలో ఉందన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకొని వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించేలా ప్రజలు సహకరించాలని కోరారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి నివారణకు గ్రామస్తులందరూ జల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

వార్తకు స్పందన.. ధర్మకాంట ప్రారంభం!

కృతజ్ఞతలు తెలిపిన రైతులు, వ్యాపారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్న ధర్మకాంటపై వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.

ధాన్యం విక్రయించే సమయంలో ధర్మకాంట అందుబాటులో లేకపోవడంతో రైతులు, వ్యాపారులు ప్రైవేట్ ధర్మకాంటలను ఆశ్రయిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభాతవార్త వెలుగులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వ మార్కెట్ యార్డులో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ధర్మకాంట వినియోగంలోకి రాకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది

.ఈ వార్తా కథనంపై స్పందించిన అధికారులు ధర్మకాంటను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించారు. దీంతో రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారానికి కృషి చేసిన ప్రభాతవార్తకు.మరమ్మతులు చేసి ప్రారంభించిన అధికారులకు రైతులు, వ్యాపారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

.రైతులకు ఉచితంగా ధాన్యం

తూకంప్రస్తుతం మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ధర్మకాంట ట్రయల్ రన్ ద్వారా ఉచితంగా తూకం చేస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

గోశాలకు గరుకు స్తంభాల బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలోని దుర్గామాత గోశాలకు కొందరు భక్తులు ఆదివారం గరుకు స్తంభాలను బహుకరించారు. జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు రాజేశుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో గరుకు స్తంభాలను ఏర్పాటు చేసి, వాటికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం గోపూజ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గో గ్రాసం కోసం రూ.10 వేల విరాళాన్ని గోశాల నిర్వాహకులు సంజీవ్ స్వామికి అందజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్ మాట్లాడుతూ గోసేవ కోసం ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళాలు అందించాలని కోరారు. కార్తీకమాసంలో గోసేవ, దానధర్మాలు



చేయడం పుణ్యప్రదమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కు పద్మ, సహకారం అందించిన భక్తులు రేగొండ సత్యనారాయణ, మోటూరి నాగలింగం, చాడ రామ్‌కిషన్, మోటూరి మహేష్, చాడ శ్రీనివాస్, కొండ్ర విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో జియో నెట్‌వర్క్ కష్టాలు.. పట్టించుకోని అధికారులు

వారం రోజులుగా సిగ్నల్ సమస్యతో ప్రజల అవస్థలు

ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం

వెంటనే సమస్యను పరిష్కరించాలి: బీజేపీ నాయకుడు విలాసాగరం రామచంద్రం

గన్నేరువరం, ప్రభాతవార్త,

మండలంలోని మైలారం గ్రామంలో గత వారం రోజులుగా జియో నెట్‌వర్క్ సక్రమంగా పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెట్‌వర్క్ పదేపదే రావడం, పోవడంతో ఫోన్ కాల్స్ మాట్లాడటంతో పాటు ఇంటర్నెట్‌వినియోగించుకోవడంలోనూఇబ్బందులు తలెత్తుతున్నాయి .ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ఫోన్ కాల్స్ మధ్యలోనే నిలిచిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటర్నెట్ వేగం తగ్గిపోవడంతో డిజిటల్ చెల్లింపులు, బ్యాంకు



లావాదేవీలు, వాట్సాప్ సందేశాలు పంపడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు జియో కస్టమర్ కేర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిత్యజీవితంలో మొబైల్ నెట్‌వర్క్ ఎంతో అవసరమైన నేపథ్యంలో గ్రామంలో కనీస స్థాయిలో కూడా సేవలు అందకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై బీజేపీ నాయకుడు విలాసాగరం రామచంద్రం స్పందిస్తూ, జియో సంస్థ అధికారులు వెంటనే మైలారం గ్రామంలోని నెట్‌వర్క్ సమస్యను గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టి ప్రజలకు నిరంతరాయంగా ఫోన్, ఇంటర్నెట్ సేవలు అందించాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జియో సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించాలని మైలారం గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అలుగునూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా పంతంగి అనిల్ ఏకగ్రీవ ఎన్నిక

ఉపాధ్యక్షుడిగా ముంజ శ్రీనివాస్ ఎంపిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త నవంబర్ 15,

అలుగునూర్ : గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎంపికలో భాగంగా ఆదివారం సంఘ సభ్యులు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ అభివృద్ధి, సభ్యుల ఐక్యత, సామాజిక సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.అనంతరం సంఘ నూతన అధ్యక్షుడిగా పంతంగి అనిల్‌ను, ఉపాధ్యక్షుడిగా ముంజ శ్రీనివాస్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యుల సమష్టి నిర్ణయంతో నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు సభ్యులు



అభినందనలు తెలిపారు.గౌడ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులు ఆకాంక్షించారు. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

స్నేహమంటే ఇదేరా

అప్త మిత్రుని కుమార్తెకు ఆర్థిక భరోసా ఇచ్చిన పూర్వవిద్యార్థులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:స్నేహానికి కాలం ఎప్పుడూ అడ్డుకాదని.. నిజమైన మానవత్వానికి హోదాలు, ఆస్తులు అవసరం లేదని జెడ్పీహెచ్ఎస్ నుస్తులాపూర్ 200001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు చాటిచెప్పారు. పాతికేళ్ల క్రితం పాఠశాల ప్రాంగణంలో చిగురించిన స్నేహం నేడు ఓ చిన్నారి భవిష్యత్తుకు భరోసాగా నిలిచింది. తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమ ఆప్తమిత్రుడి కుమార్తెకు ఆర్థిక అండ అందించి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.కన్నీటి కష్టంలో.. స్నేహితుల చేయూ!తమతో కలిసి చదువుకున్న అల్వాల ప్రభాకర్, ఆయన సతీమణి ఇటీవల మరణించడంతో వారి కుమార్తె ఆల్వాల హన్సిక తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు దూరమైంది. ఈ విషాద విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తీవ్రంగా చలించిపోయారు. మిత్రుడిని తిరిగి తీసుకురాలేకపోయినా.. ఆయన



కుటుంబానికి అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ముందుకొచ్చారు. బ్యాచ్‌కు చెందిన మిత్రులంతా తలాకొంత విరాళం అందించి రూ.30 వేల మొత్తాన్ని సమకూర్చారు. సాయం మాత్రమే కాదు.. భవిష్యత్తుకు భరోసా! సమకూర్చిన మొత్తాన్ని నేరుగా అందజేసి ఖర్చు చేయకుండా, చిన్నారి భవిష్యత్తుకు ఉపయోగపడేలా పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆదివారం అందుకు సంబంధించిన బాండ్‌ను హన్సికకు అందజేశారు. ఆర్థిక సహాయంతో పాటు జీవితంలో ఏ కష్టం వచ్చినా తామంతా తోడుగా ఉంటామనే ఆత్మీయ భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో మారంపల్లి రమేశ్, కనుకం రాకేష్, దురిశెట్టి రాజు, పెద్దపల్లి మహేష్ , బొట్టు రవీందర్, వంటకాల మధుకర్, కొంటు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



..ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో ఈనెల 22న నిర్వహించనున్న జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల పోస్టర్‌ను ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురిలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని, నిర్వాహకుల కృషిని ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ అండర్7 నుంచి అండర్19 వరకు వివిధ వయస్సుల విభాగాలతో పాటు సీనియర్ వెయిట్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు సీనియర్ క్రీడాకారులు కలిపి సుమారు 300 మంది ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు.జాతీయస్థాయి క్రీడాకారుడు, కిక్ బాక్సింగ్ శిక్షకుడు మామిడిపెల్లి గణేష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మంచాల కృష్ణ, వీరా జిమ్ ట్రైనర్ పోతంశెట్టి నరేష్, జిమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య భద్రతపై అవగాహన కార్యక్రమం



బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్లు అందజేయడంతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది.అవగాహన కార్యక్రమం లో చల్ల నరేష్ మాట్లాడుతూ మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవిపారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా చల్లా నరేష్ గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్లను సొంతంగా అందించడం జరిగింది.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా మనందరి బాధ్యతఅని నరేష్ పారిశుధ్య కార్మికులు కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అక్బర్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం

బుగ్గారం, ప్రభాతవార్త:



బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి ధర్మపురికి చెందిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10,116 సహాయం అందించారు. ఆర్థిక ఇబ్బందులతో వివాహం జరిపించేందుకు ఇబ్బందులు పడుతున్న యువతి కుటుంబానికి సదరు లయన్స్ క్లబ్ సభ్యులు తమ వంతు చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు పైడి మారుతి, ధర్మపురి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్, లైన్స్ క్లబ్ బాధ్యులు రాపర్తి నరసయ్య, గట్ల శ్రీనివాస్, కొత్తపల్లి తిరుపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా ముగిసిన హుజురాబాద్ క్లబ్ ఎన్నికలు... పోటెత్తిన ఓటర్లు

94.48 శాతం భారీ పోలింగ్ నమోదు...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: అభ్యర్థులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, హోరాహోరీగా ప్రచారం నిర్వహించిన హుజురాబాద్ క్లబ్ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. క్లబ్‌లో మొత్తం 326 మంది సభ్యులు ఉండగా, అందులో 308 మంది సభ్యులు ఉత్సాహంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 94.48 శాతం భారీ పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు రామ్ కిషన్ రాజు, సంజీవ రెడ్డి, వేణుమాధవ్ వెల్లడించారు.

ఓటేసిన ప్రముఖుల సందడి...

ఈ ఎన్నికల్లో పలువురు రాజకీయ, ప్రజా ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో క్లబ్ ఆవరణలో సందడి నెలకొంది. హుజురాబాద్



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, వి. శ్రీనివాస రావు, వి. కిషన్ రావు, వరంగల్ సాక్షి బ్యూరో గడ్డం రాజిరెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు కాళ్ల నారాయణ తదితరులు ఓటు వేసిన వారిలో ఉన్నారు.

మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

శాలువాతో సత్కరించిన మంత్రి లక్ష్మణకుమార్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనను ఆత్మీయంగా పలకరించి పలు అంశాలపై చర్చించారు.జగిత్యాల పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన మందకృష్ణ మాదిగను మంత్రి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కలిసి సత్కరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల సంక్షేమం, వారి హక్కుల సాధనకు సంబంధించిన అంశాలపై నాయకుల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాల్సిన అవసరంపై కూడా వారు మాట్లాడుకున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేస్తున్న నాయకులతో ఎప్పటికప్పుడు చర్చలు జరపడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం



ఉంటుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగతో ఆత్మీయంగా ముచ్చటించారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర రహదారి అస్తవ్యస్తం....

నాడు మంత్రి కొప్పుల.. నేడు మంత్రి అడ్లూరి
ఈ రహదారి గుండా వెళుతున్నా...
పట్టింపులు కరువు కేంద్ర మంత్రి బండి సంజయ్
ప్రాతినిధ్యం వహిస్తున్న కనికరం లేదు
మట్టి రోడ్డుని తలపిస్తున్న రాష్ట్ర రహదారి
ఏళ్లు గడుస్తున్నా ఈ రహదారిని పట్టించుకున్న వారే కరువు
60 కిలోమీటర్లు కలిపితే జాతీయ రహదారిగా విస్తరణ

చొప్పదండి,ప్రభాతవార్త: పేరుకే పురాతన రాష్ట్ర రహదారి సరైన ప్రాతినిధ్యం లేక ఒంటరిగా మిగిలిన కరీంనగర్ రాయపట్నం రహదారి. ఇది కోడాడ టు లక్షెట్టిపేట నూతన రాష్ట్ర రహదారి. ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈ రహదారికి రెండువైపులా గోదావరిఖని, జగిత్యాల రెండు రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించడంతో ప్రస్తుతం కరీంనగర్ లక్షెట్టిపేట రహదారికి పట్టింపులు కరువయ్యాయి. ముఖ్యంగా ధర్మపురికి ప్రాతినిధ్య వహిస్తున్న అనాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ రహదారి గుండానే అనునిత్యం వెళ్లారు కానీ దీని బాగోగులను మరిచారు. ధర్మారం, ఎండపల్లి, వెలుగటూర్, ధర్మపురి మండలాలు ప్రధానంగా ఈ రోడ్డు వెంబడి విస్తరించి ఉన్నాయి. ఇంత ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ గతంలో మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ కనీసం పట్టించుకోలేదు. ప్రస్తుతం ధర్మపురికి ప్రాతినిధ్యం వహిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం ఈ రోడ్డు వెంబడి ధర్మపురి కి వెళ్లి వస్తూ ఉంటారు. రోడ్డు అద్వాన్నంగా ఉన్న పరిస్థితి వారికి తెలిసినప్పటికీ ఈ రోడ్డును పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. మరో ప్రక్క



కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఈ ప్రాంతం కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రిగా, ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తూ బండి సంజయ్ ఈ రోడ్డుపై ఇంతవరకు పెదవి విప్పకపోవడం విచారకరం. కేవలం కరీంనగర్ నుండి రాయపట్నం వరకు 60 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారిగా విస్తరించినట్లయితే అన్ని రకాలుగా ఈ ప్రాంతాలు అభివృద్ధి కావడానికి అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా చొప్పదండి మండల వ్యాపార పరంగా, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఎక్కువగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ రహదారిని, జాతీయ రహదారిగా విస్తరించినట్లయితే ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో రకాలుగా మేలు జరిగే అవకాశం ఉంది. ఏళ్ల తరబడి ఈ రహదారి గుంతల మయం అయి నరక కూపంగా మారాయి. ముఖ్యంగా నగునూరు ప్రాంతంలో, రుక్మాపూర్ ప్రాంతంలో, కొలిమి కుంట ప్రాంతంలో, చొప్పదండి ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒకవైపు రోడ్డు బాగా ఉంది మరోవైపు అద్వానంగా మారడంతో ఒకే వైపు వాహనాలు వచ్చి పోయేటివి ఎదురెదురుగా రావడంతో అనేక యాక్సిడెంట్ లు జరిగి పాలు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. పలు ప్రాంతాలలో తారు అంతా పోయి మట్టి రోడ్డుగా మారి రాష్ట్ర రహదారి కాస్త మట్టి రోడ్డు రహదారిగా కొనసాగుతోంది. అనునిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి పట్ల మంత్రి లక్ష్మణ్ కుమార్, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి రహదారి పనులను కొనసాగించు ప్రమాదాలు సంభవించని రహదారిగా తీర్చిదిద్దాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మెట్‌పల్లి ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించిన భారతీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు సంబారి కళావతి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త మెట్‌పల్లిలోని ఇస్కాన్ ఆలయాన్ని భారతీయ హిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సంబారి కళావతి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఆలయ స్వామీజీలు, కమిటీ సభ్యులతో భేటీ అయ్యారు. అనంతరం భగవద్గీత పుస్తకాన్ని అందుకున్నారు.ఆలయంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబారి కళావతి మాట్లాడుతూ భగవద్గీతలోని సందేశాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని, హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని ధర్మమార్గంలో నడవాలని, భక్తి, సేవాభావం, మానవత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, భారతీయ హిందూ పరిషత్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

16వ తేదీన బాలల ప్రజావాణి .. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 16వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సాధారణ ప్రజావాణితో పాటు బాలల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.పిల్లల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ టి (జి ఎస్ సి పి సి ఆర్) ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు . బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 16 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో సాధారణ ప్రజావాణి తోపాటు ప్రత్యేకంగా బాలల ప్రజావాణిని నిర్వహించాలని నిర్ణయించింది. ఈ బాలల ప్రజావాణిలో బాలలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల హక్కుల పరిరక్షణ, బాలల భద్రత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాథ, సంరక్షణ అవసరమైన బాలల సమస్యలు, బాలల అభివృద్ధి తదితర అంశాలపై ఫిర్యాదులు, వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు. బాలల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న వ్యక్తులు కూడా తమ పరిధిలోని బాలల సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. బాలలకు మెరుగైన భవిష్యత్తును అందించడంతో పాటు, వారి హక్కులను కాపాడి, సమస్యలకు పరిష్కారం చూపడమే బాలల ప్రజావాణి ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

నేడు సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటన...

పలు అభివృద్ధి పనులు, శుభకార్యాలకు హాజరు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా ఉదయం 11 గంటలకు గంభీరావుపేట మండలం జగదాంబ తండాలో యూకే ఎన్ఆర్ఐ భూక్యా నవీన్ వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు ఎల్లారెడ్డిపేటలో జరిగే రేణుక ఎల్లమ్మ సిద్దోగ వేడుకల్లో పాల్గొంటారు. అక్కడి నుండి మధ్యాహ్నం 2 గంటలకు వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చేరుకుని, మాజీ సర్పంచ్ తిప్పవరపు భాస్కర్ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలో సందడి చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు సిరిసిల్ల పట్టణంలోని 9వ వార్డు పెద్దూరులో పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు 10వ వార్డు బోనాలలో నిర్వహించే రుక్మిణి వేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చివరగా సాయంత్రం 4 గంటలకు సీనియర్ కౌన్సిలర్ కల్లూరి రాజు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

